# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక CONTACT 9948686969 9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 శనివారం 15 మార్చి 2025

DIGITAL EDITION


## తిరుమలలో తెలంగాణ వారిపై వివక్ష..



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను పరిగణలోకి తీసుకోకపోవడంపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఫైర్ అయ్యారు. ఫిబ్రవరి 1 నుంచి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు కూడా స్వీకరిస్తాం అని చెప్పారన్నారు. ఇప్పుడు మార్చిలో ఉన్నా ఎందుకు స్వీకరించట్లేదని ప్రశ్నించారు. వేసవి సెలవుల్లో సిఫారసు లేఖలు జారీ చేస్తామన్నారు. వాటిని అనుమతించకపోతే తెలంగాణ ప్రజాప్రతినిధులంతా తిరుమలకు వచ్చి తేల్చుకుంటామని హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 294 మంది ప్రజా ప్రతినిధులకు సంబంధించిన సిఫారసు లేఖలను పరిగణలోకి తీసుకున్న టీటీడీ.. ఇప్పుడు ఎందుకు తీసుకోవడం లేదని ఫైర్ అయ్యారు. తెలంగాణ ప్రజాప్రతినిధులు పార్టీలకు అతీతంగా కోరుతున్న ఈ న్యాయమైన కోరికను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను పరిగణలోకి తీసుకోకపోవడంపై గత కొన్ని రోజులుగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనేక మంది ప్రజా ప్రతినిధులు ఇప్పటికే ఈ విషయంపై తీవ్ర అసంతృప్తి వెళ్లగక్కారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఏపీ సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. దీనికి చంద్రబాబు సైతం స్పందించారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల లేఖలను పరిగణలోకి తీసుకోవాలని టీటీడీని ఆదేశించారు.

## హెూలీనాడు జంబలకిడి పంబ!!

### అనాదిగా కొనసాగుతున్న ఆచారం

ప్రజా గొంతుక డెస్క్ హెూలీ నాడు చాలా ప్రాంతాల్లో అనేక వింత ఆచారాలను పాటిస్తున్నారు. నేటికీ అనేక ప్రాంతాల్లో హెూలీ వింతలు చోటు చేసుకుంటున్నాయి. ఆంధ్రప్రదేశ్ కర్ణాటక సరిహద్దు బోర్డర్లో ఉండే కర్నూలు జిల్లాలోని ఆదోని మండలంలో సంతేకుడ్లురు గ్రామంలో హెూలీ పండుగ రోజున వింత ఆచారం కొనసాగుతుంది. హెూలీ పండుగ నాడు మగవాళ్ళు ఆడవాళ్ళు అవుతారు. ఆ రోజు అక్కడ అచ్చం జంబలకిడి పంబ సినిమా చూసినట్టు ఉంటుంది. విచిత్రమైన ఆచారంతో అక్కడివారు హెూలీ పండుగను జరుపుకుంటారు. రెండు రోజులపాటు సాగే ఈ వేడుకలో పండుగ రోజున పురుషులంతా ఆడవాళ్ళ వేషధారణలో రతీ మన్మధులను పూజిస్తారు. ఇలా పూజ చెయ్యటం వల్ల అంతా మంచి జరుగుతుందని వారు విశేషంగా నమ్ముతున్నారు. స్త్రీల తరహాలో పురుషులంతా చీరలు కట్టుకొని, ఆభరణాలు పెట్టుకొని, చక్కగా అలంకరించుకొని అచ్చం అమ్మాయిల మాదిరిగా రెడీ అవుతారు. ఈ ఆచారం చాలా కాలంగా కొనసాగుతుంది.



## ఢిల్లీకి వెళ్లి ఒక్క రూపాయి తేలేదు

ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ ఇప్పటివరకు 39 సార్లు ఢిల్లీకి వెళ్లి సెల్ఫ్‌ప్రేమతో మీడియా ముందు ప్రచారం చేసుకున్నప్పటికీ, రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా రాబట్టలేకపోయారని ఎద్దేవా చేశారు. ఓటేసి మోసపోయామని ప్రజలు ఫిర్యాదులు చేస్తుంటే, నీళు లేక పంటలు ఎండిపోతుంటే, సీఎం మాత్రం ఢిల్లీ చక్కర్లు కొడుతున్నారు' అంటూ కేటీఆర్ తన ట్వీట్‌లో వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని సాగునీటి సమస్యలు, రైతుల కష్టాలు, ప్రభుత్వ హామీల అమలుపై రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఆయన విమర్శించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యి 14 నెలలు గడిచినా వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని, నిధుల కోసం ఢిల్లీకి వెళ్తున్నప్పటికీ ఏ ఫలితమూ లేకపోవడం దారుణమని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి హామీలు నిలబెట్టుకోవాలంటే మాటలు కాకుండా కార్యాచరణ ఉండాలని సూచించారు.



## పవన్ అన్న అంటూ లోకేష్ ట్వీట్..

ప్రజా గొంతుక డెస్క్ జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంత్రి లోకేష్ స్పెషల్ ట్వీట్ వేశారు. పవన్ అన్నకు అంటూ ఆప్యాయంగా స్పందించారు. జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ అన్నకు ప్రత్యేక శుభాకాంక్షలు అంటూ రాసుకొచ్చారు. ఏపీ అభివృద్ధిలో జనసేన పనితీరు ఎంతో కీలకం అన్నారు. ఆ పార్టీ కమిట్ మెంట్ ఏపీ అభివృద్ధికి చాలా కీలకం అన్నారు. భవిష్యత్ లో ఆ పార్టీ మరిన్ని అద్భుతాలు సాధించాలని కోరుకుంటున్నట్టు వివరించారు. కూటమి ప్రభుత్వ పనితీరులో జనసేన సహకారం అత్యంత కీలకం అంటూ చెప్పుకొచ్చారు. లోకేష్ చేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. పవన్ కల్యాణ్ ను లోకేష్ ఇలా స్పెషల్ గా పిలవడంపై జనసైనికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పిఠాపురంలో ఆవిర్భావ సభ ప్రారంభం అయింది.



## ఐపీఎల్‌ను బహిష్కరించండి

ప్రజా గొంతుక డెస్క్ మాజీ కెప్టెన్ ఇంజమామ్ ఉల్ హక్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఐపీఎల్‌ను బహిష్కరించాలని అతడు అన్ని దేశాల క్రికెట్ బోర్డులకు పిలుపునిచ్చాడు. టీమ్ఇండియా ఆటగాళ్లను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ లీగుల్లో ఆడేందుకు బీసీసీఐ అనుమతి ఇవ్వాలని, అలా కానీ పక్షంలో అన్ని దేశాల బోర్డులు ఐపీఎల్‌కు తమ ఆటగాళ్లను పంపకూడదని అన్నాడు. "ఛాంపియన్స్ ట్రోఫీని పక్కన పెట్టండి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అగ్రశ్రేణి ఆటగాళ్లందరూ పాల్గొనే ఐపీఎల్‌ను చూడండి. కానీ భారత ఆటగాళ్లు ఇతర లీగ్‌లలో ఆడటానికి వెళ్లరు. అందువల్ల.. అన్ని బోర్డులు తమ ఆటగాళ్లను ఐపీఎల్‌కు పంపడం మానేయాలి. మీరు ఏదైనా లీగ్‌కు మీ ఆటగాళ్లను విడుదల చేయకపోతే.. ఇతర బోర్డులు వైఖరి తీసుకోకూడదా?" అని ఇంజమామ్ పాకిస్తాన్‌లోని ఒక స్థానిక వార్తా ఛానెల్‌లో మాట్లాడుతూ అన్నాడు. భారతీయ ఆటగాడు కూడా విదేశీ లీగ్‌లల్లో ఆడేందుకు అనుమతి లేదు. కేవలం ఆటకు వీడ్కోలు పలికిన ఆటగాళ్లకు మాత్రమే ఆ అవకాశం ఉంది.



## గ్రీన్ కార్డు ఉన్నా తరిమేస్తాం..

ప్రజా గొంతుక డెస్క్ ఇప్పటివరకూ అక్రమంగా వలస వచ్చి ఉంటున్న వారిపై ఉరుముతున్న ట్రంప్ సర్కార్ ఇప్పుడు గ్రీన్ కార్డు దారులపైనా కత్తి దూస్తోంది. గ్రీన్ కార్డు ఉన్నంత మాత్రాన అమెరికాలో శాశ్వతంగా ఉండొచ్చన్న గ్యారంటీ లేదని తేల్చేసింది. మేరకు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సంచలన ప్రకటన చేశారు. దీంతో ఇప్పటివరకూ గ్రీన్ కార్డు కోసం ప్రయత్నాలు చేస్తున్న వారితో పాటు ఇప్పటికే గ్రీన్ కార్డు కలిగిన వారి గుండెల్లోనూ రైళు పరుగెడుతున్నాయి. గ్రీన్ కార్డు ఉన్నంత మాత్రాన వలసదారులకు అమెరికాలో శాశ్వతంగా ఉండే హక్కు లభిస్తుందన్న గ్యారంటీ లేదని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తాజాగా తేల్చిచెప్పేశారు. దీంతో ఈ కార్డుల చెల్లుబాటుపై కొత్త అనుమానాలు మొదలయ్యాయి. అమెరికాలో ప్రస్తుతం గ్రీన్ కార్డులు శాశ్వత నివాస గుర్తింపుకు చిహ్నంగా ఉన్నాయి. విదేశీయులకు అమెరికాలో నివసించేందుకు, పని చేసుకునేందుకు ఇవి అవకాశం కల్పిస్తున్నాయి. కానీ ఇప్పుడు జేడీ వాన్స్ ప్రకటనతో ఇకపై అలాంటి గ్యారంటీ ఏమీ లేదని తేలిపోయింది.



## ముదురుతున్న భాషా వివాదం..

ప్రజా గొంతుక డెస్క్ దేశంలో భాషా వివాదం రాజకీయ రంగు పులుముకుంది. తమిళనాడులో ఎలాగైనా హిందీ అమలు జరగాల్సిందేనని కేంద్రం భావిస్తోంది. అయితే అందుకు అవకాశం లేదని, హిందీ భాషను అమలు చేసేదేలేదంటూ తమిళనాడు డీఎంకే సర్కార్ కరాకండిగా చెబుతోంది. దీంతో ఎటూ తేల్చుకోలేని అన్నాడీఎంకే సైతం కేంద్రం పెత్తనం ఏమిటనే వాయిస్ వినిపిస్తోంది. అయితే త్రి భాషా వివాదం రగులుతున్న సమయంలో అనూహ్యంగా గుగూల్ సీఈఓ సుందర్ పిచాయ్ను ఇందులోకి లాగారు. భాషల రాజకీయ యుద్ధంలోకి పిచాయ్ను ఎందుకు తీసుకొచ్చారనేది ఇప్పుడు హాట్ టాఫిక్ గా మారింది.



# భార్యలు తాగుతున్నారని పోలీస్ స్టేషన్లో భర్తల ఫిర్యాదు!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



మా ఇంటాయన తాగు బోతు అయిపోయాడు.సంసారం నాశనమైపోతుం దని అడవాళ్లు ఆవేదన వ్యక్తం చేయడం సహజం. కానీ, ఇక్కడ మాత్రం మా ఆడాళ్లు తాగుబోతులైపో యారని, తమ కష్టాన్ని తాగుడుకే దారపోస్తున్నా రని,పురుష మా లోకం లబోదిబోమంటున్నారు.మద్యానికి బానిసలైన మా పెళ్లాలు తాము కూలి పనులు చేసిన సంపాదిస్తు న్నదంతా సారాకు తగలే స్తున్నారని, మీరే తమను, తమ కుటుంబాలను ఆదుకోవాలని భర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విస్మయానికి గురిచేసే ఈ సంఘటన ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో వెలుగుచూసింది.బొరిగుమ్మ సమితిలోని పూజారిపుట్ పంచాయతీ కొండగూడ గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు.. తమ భార్యలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన కొందరు యువకులు గత నాలుగేళ్లుగా నాటు సారా తయారుచేస్తూ విక్రయిస్తు న్నారని తెలిపారు. ఊళ్లో మగాళ్లంతా కూలిపనులు చేస్తూ డబ్బులు సంపాది స్తుంటే.. అడవాళ్లు తమ కష్టాన్ని మద్యానికి ధారబోసేస్తున్నారని వాపోయారు.దీంతో కుటుంబాలు చిన్నాభిన్నమై.తమ పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతోందని వారికి ఏడుపు ఒక్కటే తక్కువయ్యింది. సారా తయారీ స్థావరాలపై దాడులు చేయాలని వారు కోరారు. పోలీ సులు, ఆబ్కారీ అధికారుల దృష్టికి సమస్యను తీసు కెళ్లిన బాధితులు.సారాను అడ్డుకోవాలని కోరారు.

# మళ్లీ ఆల్‌టైమ్ గరిష్ఠానికి బంగారం ధర

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



బంగారం ధర మళ్లీ ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరింది. 10 గ్రాముల పసిడి రూ.89,450కి చేరింది.తగ్గినట్లే తగ్గిన బంగారం ధర మళ్లీ పైకెగసింది. అంతర్జాతీయ మార్కెట్లలో పెరిగిన డిమాండ్ కారణంగా దేశీయంగా మరోసారి పసిడి ధర ఆకాశాన్ని తాకింది. దేశ రాజధాని దిల్లీలో గురువారం 10 గ్రాముల 99.9 శాతం స్వచ్ఛమైన పుత్తడి ధర రూ.600 పెరిగి రూ.89,450కి చేరింది. ఫిబ్రవరి 20న పసిడి ధర రూ.89,450గా నమోదైంది. మళ్లీ దాదాపు 20 రోజుల తర్వాత బంగారం ధర మళ్లీ అదే స్థాయికి చేరిందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. వెండి సైతం ఒక్క రోజులో కిలోకు వెయ్యి రూపాయలు మేర పెరిగింది. గత ట్రేడింగ్ సెషన్‌లో రూ.1,00,200గా ఉన్న వెండి ధర రూ.1,01,200కు చేరింది. ఇది ఐదు నెలల గరిష్ఠానికి సమానం. అంతర్జాతీయంగా చూస్తే బంగారం ఔన్సు ధర 2946 డాలర్లకు చేరింది. అమెరికాలో తాజాగా వెలువడిన ద్రవ్యోల్బణ గణాంకాలు పసిడి ధర పెరగడానికి కారణమయ్యాయి. అంచనాల కంటే తక్కువగా ద్రవ్యోల్బణం నమోదు కావడంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించేందుకు మార్గం సుగమం అవుతుంది. ఈ కారణంతోనే బంగారం వైపు పెట్టుబడులు మళ్లుతున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్‌లో సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ పేర్కొన్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ హోలీ పండుగ.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





చర్ల మండలంలో యువకుల పిల్లల తో అంబరాన్నంటిన హోలీ సంబరాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ హోలీ పండుగను జరుపుకుంటారు.సుఖం, దుఃఖం,సంతోషం కలిపిన రంగులే ఈ హోలీ.మన జీవితం అనేక ఒడిదుడుకులతో సాగే ఒక ప్రయాణం.ఆ ప్రయాణాన్ని కొత్త రంగులతో నింపి జీవితాన్ని రంగుల మయంలో అందమైన ప్రపంచంలో జీవితాన్ని అద్భుతమైన భవంతి లాగా నిర్మించుకుంటూ అందరి జీవితంలో చీకటిని తొలగించి,వెలుగును ప్రసరింప చేసుకోవాలని ఈ పండుగను జరుపుకుంటారు.అందమైన, ఆహ్లాదకరమైన,కష్టనష్టాలు లేని ప్రపంచంలో సుఖమయ జీవితానికి బాటలు వేయాలని.హోలీ పండుగలోని రంగుల లాగా నిర్మలంగా,నిష్కల్మషంగా,ఈర్ష్య, ద్వేషం,అసూయ,పగ,ప్రతికారాలు లేకుండా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసిమెలిసి ఈ రంగుల రంగోలి హోలీ పండుగను జరుపుకుంటారు.ఈ హోలీ పండుగలో, గ్రామ యువకులు పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

# వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (మార్చి14) సూర్యాపేట :





జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం వద్ద శుక్రవారం వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104ఏ వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ కేరింతల కొడుతూ నృత్యాలు చేస్తూ హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ రంగుల పండగ హోలీ అందరి జీవితాల్లో వెలుగులు తీసుకురావాలని అన్నారు. జీవితంలో నెలకొన్న కష్టాలన్నీ తొలగి ఆనందాలు నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్పీ గుమ్మడివెల్లి శ్యాంసుందర్, ఆర్‌ఎస్ యామా సంతోష్, జెడ్సి మణికంఠ, యూత్ క్లబ్ సెక్రటరీ గుమ్మడివెల్లి కృష్ణమూర్తి, ట్రెజరర్ సతీష్, ఐఈసి రుద్రంగి రవి, క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమళ్ళ కృష్ణ, క్యాబినెట్ ట్రెజరర్ వెంపటి శబరినాథ్, వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, శ్రీరంగం రాము, గుండా ఉపేందర్, గుండా శ్రీధర్, వంగవీటి రమేష్, మిర్యాల సుధాకర్, మిర్యాల వెంకటేశ్వర్లు, చింతా వెంకన్న, గుండా అశోక్, శ్రీరంగం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆటో డ్రైవర్ల ఉపాదిని చిన్నాభిన్నం చేసింది.తడికల శివకుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.ఉచిత బస్సు సర్వీసు వలన నష్టపోతున్న ఆటో డ్రైవర్ల కు ప్రత్యామ్నాయం చూపించాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న మహిళలకు ఉచిత బస్ సౌకర్యం పథకం ఆటో డ్రైవర్ల ఉపాదిని దెబ్బతీసిందని,రాష్ట్ర వ్యాప్తంగా స్వయం ఉపాది పొందున్న లక్షలాది నిరుద్యోగులు ఒక్కసారి రోడ్డుపైకి వచ్చేశారని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారు.ఉచిత బస్ సౌకర్యం పథకం వల్ల తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ను నిర్వీర్యం చేయడమే కాకుండా ఎందరో నిరుద్యోగులు ఆటో నడుపుకుంటూ కుటుంభాలను పోశించుకునే స్వయం ఉపాధి అవకాశాలను పాడు చేసిందని అన్నారు. శుక్రవారం నాడు కొత్తగూడెం నియోజకవర్గ పర్యటణ లో భాగంగా పాల్వంచ వచ్చిన ఆయనకు పలువురు ఆటోడ్రైవర్లు చేసిన పిర్యాదు మేరకు ఈ వ్యాఖ్య లు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రజలను శక్తి వంతం మార్చేందుకు రూపొంచాలి కాని.సోమరులు గా ,బానిసలు మార్చేందుకు రూపొందించ కూడదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది నిరుద్యోగులు ఎటువంటి ఉద్యోగ,ఉపాది లేకుండా ఉన్నారని వారికి ఎటువంటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా ప్రభుత్వాలు ఉచిత పథకాల పేరిట డ్రామాలు ఆడుతున్నాయని ఆరోపించారు. ఆటో డ్రైవర్ల కు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పలువురు పాల్వంచ పట్టణ ఆటో డ్రైవర్లు బిఎస్పీ పార్టిలో చేశారు. ఈ కార్యక్రమం లో పాల్వంచ పట్టణ అధ్యక్షులు కోళ్లపుడి ప్రవీణ్ ,మామిళ్ల ప్రవీణ్ కుమార్ ,రవి,ప్రసాద్,తదితర నాయకులు హాజరయ్యారు.

# ప్రభుత్వ మాజీ విప్ ఎమ్మెల్యే. గంపగోవర్ధన్ ఆధ్వర్యంలో. సి ఏం రేవంత్ దిష్టి బొమ్మ దగ్ధం.

కామారెడ్డి ప్రజగొంతుక. ప్రతినిధి. కరుణాకర్





ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఈ బడ్జెట్ సెషన్ నుండి అక్రమంగా సస్పెన్షన్ విధించినందుకు నిరసనగా కాంగ్రెస్ ప్రభుత్వ మరియు సి ఏం.రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి గారిని ఈ అసెంబ్లీ సమావేశాలు ముగిసేవరకు సస్పెన్షన్ చేసినందుకు నిరసనగా మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, బి ఆర్ ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్ గార్ల ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా బి ఆర్ ఎస్.పార్టీ అధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వ మరియు సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగిందిదిష్టి బొమ్మ దహన కార్యక్రమం అనంతరం బి ఆర్ ఎస్.పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి.అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో వారి మాయమాటలను ఎండగడుతూ మాట్లాడినందుకు %మీూా% జగదీశ్వర్ రెడ్డి పై విదించిన అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ లోని 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరిచే వరకు కాంగ్రెస్ పార్టీని వారి ప్రభుత్వాన్ని ఎండగడతామని హెచ్చరించడం జరిగింది ఇట్టి దిష్టి బొమ్మ దహన కార్యక్రమంలో %దీ=ూ% పార్టీ సీనియర్ నాయకులు పిప్పిరి అంజనేయులు, జూకంటి ప్రభాకర్ రెడ్డి, గట్టగోని గోపిగౌడ్, గెరిగంటి లక్ష్మినారాయణ, కుంబాల రవి యాదవ్, బల్వంత్ రావు, మల్లేష్ యాదవ్, చెలిమెల భాను ప్రసాద్ మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హోలీఅందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలి

45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ లయన్స్ స్ఫూర్తి క్లబ్, బ్యూటీ పార్లర్, టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి14) సూర్యాపేట:





ప్రేమ, ఆప్యాయత, సౌభ్రాతృత్వంకు ప్రతీక అయిన రంగుల పండుగ హోలీ...అందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలని సూర్యాపేట మున్సిపాలిటీ 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు.శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల బేబీ మూన్ స్కూల్ నందులయన్స్ స్ఫూర్తి క్లబ్, బ్యూటీ పార్లర్, టైలర్స్ అసోసియేషన్, మహిళ టీచర్లు ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన హోలీ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హోలీ పండుగ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ జీవితాల్లో కష్టాలన్నీ తొలగి జీవితం ఆనందమయం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.నేడు అన్ని రంగాలలో మహిళలు ముందుంటున్నారని అన్నారు.హోలీ వేడుకల్లో మహిళలు అందరితో కలిసి పాల్గొని నూతన ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో తన్నీరు ప్రమీల, వర్దేల్లి పద్మలీల, సంఘమిత్ర, చామకూరి పద్మ, మాజీ సర్పంచ్ వాంకుడోతు పద్మ, రోజా, వాసా ఉమరాణి, తోట కవిత,ఇంద్ర, జ్యోతి, అంజలి, మాధవి, విజయలక్ష్మి, సైదమ్మ, సువర్ణ లక్ష్మి, మంజుల, హేమ తదితరులు పాల్గొన్నారు.

| | | |
|---|---|---|
| Nalgonda | Gattuppal | Anthampet |
| | Gattuppal | Gattuppal |
| | Gattuppal | Namapur |
| | Gattuppal | Somarajguda |
| | Gattuppal | Theratpalle |
| | Gattuppal | Velmakanne |
| | Marriguda | Bhatla palle |
| | Marriguda | Damera Bheemanapally |
| | Marriguda | Indurthy |
| | Marriguda | Khudabakshpally |
| | Marriguda | Kondur |
| | Marriguda | Lankalapalle |
| | Marriguda | Marriguda |
| | Marriguda | Metichandapur |
| | Marriguda | Sarampet |
| | Marriguda | Tammadapally |
| | Marriguda | Tirugandlapally |
| | Marriguda | Vattipally |
| | Marriguda | Venkepally |
| | Marriguda | Yerugandlapally |
| | Nampally | Swamulavari lingotam |

## హెచ్ఎండిఏ పరిధిలో మునుగోడు నియోజకవర్గం.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి

మర్రిగూడ. హెచ్ఎండిఏ పరిధిలోకి మూడు మండలాల్లోని 11 గ్రామాలు కలిపారు. నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలో మర్రిగూడ ,నాంపల్లి ,గట్టుపల్ మండలాలను కలిపారు.

# హెూలీ..ఆనందాల రంగోలి..!

కుల్కచర్లలో యువకులతో అంబరాన్నంటిన హెూలీ సంబరాలు చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ హెూలీ పండుగ.దళిత యువజన సంఘం మాజీ అధ్యక్షులు జెట్టిగల్ల వెంకటయ్య, జిల్లా బిఇడి సంఘం కార్యదర్శి ఘంటసాల పెంటయ్య కుల్కచర్ల, (ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావ్ ప్రధాన చౌరస్తా చిన్న గేట్ సమీపంలో దళిత యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా దళిత యువజన సంఘం మాజీ అధ్యక్షులు జెట్టిగల్ల వెంకటయ్య,జిల్లా బిఇడి సంఘం కార్యదర్శి ఘంటసాల పెంటయ్య మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ హెూలీ పండుగ అని అన్నారు. సుఖం, దుఃఖం, సంతోషం కలిపిన రంగే ఈ హెూలీ అని తెలిపారు.మన జీవితం అనేక ఒడిదుడుకులతో సాగే ఒక ప్రయాణం అని అన్నారు. ఆ ప్రయాణాన్ని కొత్త రంగులతో నింపి జీవితాన్ని రంగుల మయంలో అందమైన ప్రపంచంలో వెదజల్లేలా చూడాలని సూచించారు.మీ జీవితాన్ని అద్భుతమైన భవంతి లాగా నిర్మించుకుంటూ అందరి జీవితంలో చీకటిని తొలగించి, వెలుగును ప్రసరింప చేసుకోవాలని పేర్కొన్నారు. అందమైన, ఆహ్లాదకరమైన,కష్టనష్టాలు లేని ప్రపంచంలో సుఖమయ జీవితానికి బాటలు వేయాలని అన్నారు.హెూలీ పండుగలోని రంగుల లాగా నిర్మలంగా,నిష్కల్మషంగా,ఈర్ష్య, ద్వేషం,అసూయ,పగ,ప్రతికారాలు లేకుండా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసిమెలిసి ఈ రంగుల రంగోలి హెూలీ పండుగను అందరి సమక్షంలో జరుపుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు దప్పు శ్రీను,బైండ్ల ఎల్లయ్య,మేకుల యాదయ్య,బాలకృష్ణ,భాను,రమేష్,రాములు,అనంతయ్య,కృష్ణయ్య,సాయి,సత్యం,నరహరి,నర్సిములు, రాహుల్,మురళి,అరవింద్, తిరుపతి,గణేష్,సంఘం సభ్యులు, గ్రామ యువకులు,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హెూలీ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి షేక్ షాకీర్ హాలియా మార్చి: 14

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ నందు హెూలీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మిత్రులతో రంగు,రంగుల మయంతో చాలా చక్కగా హెూలీ సంబరాలు జరుపుకున్నారు





# భూంపల్లి లో ఘనంగా హెూలీ పండుగ

కామారెడ్డి /సదశివానగర్. ప్రజాగొంతుక. కరుణాకర్

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో హెూలీ పండుగ ఘనంగా నిర్వహించారు చిన్న పెద్ద అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ రంగులు చల్లుకొని హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు హెూలీ అంటే అందరికీ సరదా అని పిల్లలనుంచి పండు ముసలి వరకు రంగులు చల్లుకుంటూ ఆ లింగనం చేసుకుంటారు మనసులో చెడును దహనం చేసేదే హెూలీ హెూలీ పండుగ జరుపుకోవడానికి తెలంగాణలో చాలా ప్రాంతాలలో హెూలీ కి ఒకరోజు ముందు కూడలల్లో కట్టెలు పేర్చి కామదానం చేశారు కామ దహనం చేసిన బూడిదను పెట్టుకొని తెల్లారి స్థానం మర్చటి ఆచారంగా ఉంది పిల్లలు పిల్లలు భయపడుతున్నట్టయితే కాముని బూడిది పెడతారు ఇంకొక్క పురాణ కథ కూడా ఉంది హెూలీ రోజు శ్రీకృష్ణుడు గోపికలతో కలిసి బృందావనంలో పువ్వులతో రంగుల ఉత్సవాన్ని జరుపుకునేందుకు భావిస్తారు ఇలా రంగులు పూలు చల్లుకోవడం ద్వారా ప్రేమ సాభాగ్యుల వెల్లి ఇదుస్తాయని నమ్మకం కృత్రిమ యోగంలో రఘునాథుడు దాని సూర్యవంశ మహారాజు ఉండేవాడు ఓ రోజంతా ప్రజలు వచ్చి పోలిక అనే రాక్షసి తమ తమ పిల్లల బాధిస్తుందని మొరపెట్టుకుంటారు ఆ సమయంలో అక్కడ ఉన్న నారద మహర్షి ఎటు పౌర్ణమి రోజు ఓరికను పూజిస్తే బాధలు తొలగిపోతాయని తెలుపుతాడు ఆ పూజలు పగటివేల చేస్తే కష్టాలు వస్తాయని రాత్రివేళ నిర్వహించాలని వివరిస్తాడు ధోళిక అంటే ఉయ్యాలని అర్థం కూడా ఉంది మాసం పూర్ణం స్థితిలో బాలకృష్ణుని ఉయ్యాల వేసినట్టు పురాణాలు తెలుపుతున్నాయి పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో హెూలీ రోజు కృష్ణుడు ప్రతిమను ఉయ్యాలలో వేసి డోలు కృత్య జరుపుతారు కృష్ణుడు కూడా రాదను ఊయాలో పెట్టి రంగులు పూస్తున్నట్లు చెబుతారు హిందువులు వసంత కాలంలో వచ్చే పండుగను భారతదేశంలోనే కాకుండా నేపాల్ బంగాళాదేశ్ ప్రవసి భారతీయుల కూడా జరుపుకుంటారు చెడుపై మంచి సాధించి విజయాన్ని కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## హాలియా అంగడి బజార్ జె జె నగర్ లో హెూలీ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: హాలియా మార్చి:14

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా అంగడి బజార్ జె జె నగర్ లో హెూలీ వేడుకలుచాలా ఘనంగా నిర్వహించారు..జె జె నగర్ లో కొన్ని సంవత్సరాలుగా ప్రతి హెూలీ పండగని దాదాపు 20 కుటుంబాలు ప్రతి హెూలీ పండుగ రోజు అందరూ ఎక్కడ ఉన్నా హెూలీ పండుగని చాలా ఘనంగా జరుపుకుంటారు కావున అందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ యొక్క హెూలీ కార్యక్రమంలో జె జె నగర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు..

## హెూలీ పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిది మార్చి 14( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హెూలీ పండుగ వేడుకల్లో గద్వాలఎమ్మెల్యే రంగులు పూసి శుభాకాంక్షలు తెలిపినపట్టణనాయకులుఎమ్మెల్యే కూడా వారికీ రంగులు పుస్తూ..మీ జీవితంకూడా..అన్నిరంగులలాగే ఆనందంగాఅందంగారంగులమయంకావాలనికోరుకుంటూ..అందరిహెూలీపండుగశు భాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా రంగుల రంగేళి హెూలీ పండుగ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి:మార్చి 14

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం మరియు గ్రామాలలో రామాజీపేట లో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు ,చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ హెూలీ పండుగను జరుపుకుంటారు.రంగుల రంగేళి హెూలీ రోజున ఒకరిపై ఒకరు రంగులు చిమ్ముకుంటూ సరదాగా ఆడి పాడుకుంటారు ,అన్ని రంగులు ఉంటేనేప్రకృతికి అందం అలాగే అందరూ కలిసి వుంటూహెూలీ రోజున ఒకరికొకరు, చల్లుకునేవి రంగులు అనురాగ ఆప్యాయతలు కలిసినపన్నీటి రంగుల జల్లులు సుఖం, దుఃఖం,సంతోషం కలిపిన రంగులే ఈ హెూలీ.మన జీవితం అనేక ఒడిదుడుకులతో సాగే ఒక ప్రయాణం.ఆ ప్రయాణాన్ని కొత్త రంగులతో నింపి జీవితాన్ని రంగుల మయంలో అందమైన ప్రపంచంలో జీవితాన్ని అద్భుతమైన భవంతి లాగా నిర్మించుకుంటూ అందరి జీవితంలో చీకటిని తొలగించి,వెలుగును ప్రసరింప చేసుకోవాలని ఈ పండుగను జరుపుకుంటారు.అందమైన, ఆహ్లాదకరమైన,కష్టనష్టాలు లేని ప్రపంచంలో సుఖమయ జీవితానికి బాటలు వేయాలని.హెూలీ పండుగలోని రంగుల లాగా నిర్మలంగా,నిష్కల్మషంగా,ఈర్ష్య, ద్వేషం,అసూయ,పగ,ప్రతికారాలు లేకుండా చిన్న పెద్ద తేడా లేకుండా ఈ హెూలీ పండుగలో, గ్రామ యువకులు పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.



## హెూలీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్
ప్రజా గొంతుక న్యూస్,(మార్చి14) సూర్యాపేట:

రంగుల పండుగ హెూలీ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఉంద్రుగొండ గిరిదుర్గం డెవలప్మెంట్ చైర్మన్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని సాయి త్రివేణి డిగ్రీ కళాశాల వద్ద ప్రముఖ న్యాయవాది ఊర గాయత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన హెూలీ వేడుకలో పాల్గొని మాట్లాడారు.అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి సంతోషంగా ఉండాలనే సందేశాన్ని ఇచ్చే పండుగ హెూలీ అని అన్నారు.హెూలీ రంగుల శోభ ప్రజలందరి జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షించారు.చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నం రంగుల పండుగ అని అన్నారు. మళ్లీ వచ్చే సంవత్సరం ఇదే విధంగా పోరి పండుగను ఆనందస్థులతో న్యాయవాది ఊర గాయత్రి మాట్లాడుతూ రంగుల హెూలీ లాగా ప్రజల జీవితాలు ఆనందమయంగా పురాతన కాలం నుండి ఈ హెూలీ వేడుకలు నిర్వహిస్తున్నారని, మన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ఈ వేడుకలలో భాగంగా చిన్నారులు, పెద్దలు ఉత్సాహంగా రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉప్పల రమేష్, పుట్ట వెంకన్న, ఉప్పల భాగ్యరేఖ, గాయం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ హర్షిత టాలెంట్ స్కూల్లో హెూలీ సంబరాలు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 14( ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ హర్షిత స్కూల్ లో హెూలీసంబరాలుఘనంగాజరుపుతూ...ఏడాదికి ఒక దినం ఈపండుగా రకరకాల రంగురంగులతో నీటిని చల్లుకునే సంస్కృతిసంప్రదాయాల పరంగా భారతదేశంలోనే గొప్ప పండుగ అని ప్రిన్సిపల్ శ్వేత రాణి విద్యార్థులకు వివరించారు.ఈ పండగ భారతదేశంలోనే సుఖ సంతోషాలతోజరుపుకుంటారు అని అన్నారు. ఇందులో భాగంగా నేడు శ్రీ హర్షిత స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మరియు స్కూల్ యజమాని ( డైరెక్టర్ రాజశేఖర్, ప్రిన్సిపల్ శ్వేతారాణి, తోటి ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు ఉదయ్ కుమార్, రజిత,లీలావతి, సానియాలుఈపండగ మంచి సాంస్కృతిక సంప్రదాయాలతో మంచి ప్రతికఅంటూ..ఒకరికి..ఒకరు.. హెూలీ పండగ సందర్భంగా శు భాకాంక్షలు తెలుపుకున్నారు.







# .జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించిన నీలవేణిని సన్మానించిన...

బీఆర్ఎస్వి జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 13( ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ మండలంలోని సంకాపురం గ్రామానికి చెందిన కుర్వ పాలతి తండ్రి ఈశ్వరన్న కుమార్తె నీలవేణి జంతు శాస్త్రం (%ఓశీశీశ్రీశీస్త్రఎ%) లో జూనియర్ లెక్చరర్ఉద్యోగంసాధించిన శుభ సందర్భంగా గ్రామంలోని వారి నివాసం లో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఒక మారుమూల గ్రామంలో మెరిసిన ఆణిముత్యం. కుమార్తెను ఉన్నత స్థాయి ఉద్యోగంసాధించేవరకుచదివించినతల్లిదండ్రులకుహృదయపూర్వకశు భాకాంక్షలు తెలిపారు.విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ విద్యా భవిష్యత్తుకి పునాది లాంటిది అటువంటి విద్యార్థులను తీర్చిదిద్ది దేశానికి అందించాలని లెక్చరర్ నీలవేణికి సూచించారు.ఈ కార్యక్రమంలో సంకపురం కుమ్మరి జయన్న, నరసింహాచారి, వీరేష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# గట్టు శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో శు క్రవారం హెూలీ పండుగ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులతో కలిసి ఘనంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెూలీ పండుగను ఆనంద ఉత్సవాలతో జరుపుకోవాలనీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసి పదేళ్లలో బి ఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని రెండు లక్షల రుణమాఫీని చేసి రైతుల కళ్ళల్లో ఆనందం నింపిందనీఅన్నారు. హెూలీ రంగుల మాదిరి రైతుల జీవితాల్లో నూతన వెలుగులు ప్రసరించాలన్నారు. సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి శాసనసభలో దళిత స్పీకర్ నుఏక వచనంతో పిలవడం దుర్మార్గమన్నారు. వెంటనే జగదీశ్ రెడ్డి శాసనసభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఉంద్రుగొండ గిరిదుర్గం డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్లు షఫీ వుల్లా, వెలుగు వెంకన్న, జ్యోతి కరుణాకర్, వల్దాసు దేవేందర్, నాయకులు పిల్లల రమేష్ నాయుడు, ధర్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నమే హెూలీ

-డాక్టర్ సుధీర్ కుమార్ మన అమ్మ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు
ప్రజా గొంతుక న్యూస్,(మార్చి14) సూర్యాపేట



:చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నమే హెూలీ పండుగ అని ప్రముఖ వైద్యులు డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ అన్నారు. శుక్రవారం హెూలీ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల మన అమ్మ హాస్పటల్ వద్ద ఆ హాస్పటల్ సిబ్బందితో కలిసి హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవత విలువలను కాపాడుకుంటూ ఒకరినొకరు గౌరవించుకునే విధంగా స్నేహపూర్వక వాతావరణంలో హెూలీ పండుగ జరుపుకోవాలని సూచించారు.రంగుల పండుగ హెూలీ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. సహజ, ఆర్గానిక్ రంగులతోనే వేడుకలను జరుపుకొని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజ్మెంట్ దాచేపల్లి అంజయ్య, ఫార్మసిస్ట్ రామసాని రమేష్, సిబ్బంది నాగు, లింగయ్య, జలంధర్, మహినో, మహి,నాగమణి, సంధ్య, భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి14) సూర్యాపేట:



హెూలీ పండుగ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సహజ రంగులతో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రీన్ హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు గ్రీన్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సహజ,ఆర్గానిక్ రంగులతో హెూలీ వేడుకలు జరుపుకోవడం మన ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా మంచిదని అన్నారు.చర్మానికి హానికరమైనటువంటి రంగులతో హెూలీ జరుపుకోవడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలతో పాటు నీరు కలుషితమై పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహజరంగులతో హెూలీ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సహజ రంగుల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ట్రస్ట్ సభ్యులు హెూలీ వేడుకలను ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ తో పాటు గ్రీన్ ట్రస్ట్ సభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి జీవితం రంగులమయం కావాలి

-33వ వార్డు యువ నాయకులు మీలా వంశీ మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు
ప్రజా గొంతుక న్యూస్,(మార్చి14) సూర్యాపేట :



ప్రతి ఒక్కరి జీవితం రంగులమయం కావాలని 33వ వార్డు యువ నాయకులు మీలా వంశీ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని 33వ వార్డులో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో యువనాయకులు మీలా వంశీ స్వాతి సౌజన్యంతో హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ హెూలీ పండుగను జరుపుకుంటామని అన్నారు. సప్తవర్ణ శోభితమైన ఈ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. వార్డు ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలలో భాగంగా ఆ వార్డు చిన్నారులు, యవతీయువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు.చిన్నాపెద్దా కలిసి ఆడిపాడుతూ రంగులు పూసుకుంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర, చారి, మధుకర్, రవి, చల్లా భారతి, బిందు, తేజస్వి,విక్రమ్, కవిత, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాయల్ యూత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



రంజాన్ ఉపవాస దీక్షలు సందర్భంగా చౌటుప్పల్ రాయల్ యూత్, బంగారిగడ్డ కింగ్స్ 11 క్రికెట్ టీం ల ఆధ్వర్యంలో మండల పరిధిలోని అంకిరెడ్డిగూడెం నందుగల తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో ఉపవాస దీక్షలు ఉన్న విద్యార్థులకు టోపీలు, ఇఫ్తార్ విందు పెట్టారు. ఈ సందర్భంగా రాయల్ యూత్ అధ్యక్షులు మహ్మద్ యూనుస్మాట్లాడుతూ ఉపవాసదీక్ష పాటించేవారు. అబద్ధం ఆడకుండా, పరనిందకు పాల్పడకుండా గడపడంతో పాటూ, శారీరక, మానసిక వాంఛలకు దూరంగా,నిగ్రహంతో వుంటూ ఆసాంతం దైవచింతనతో గడుపుతూ వుంటారని అన్నారు.ఈ ఉపవాస దీక్ష లక్ష్యం మనిషిలో దైవభీతి, దేవుడిపట్ల నమ్మకం మొదలైన మహత్తరమైన సుగుణాలను పెంపొందింపజేయడమే అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి సయ్యద్ అలీముద్దీన్, బంగారిగడ్డ కింగ్స్11 కెప్టెన్ లతీఫ్,వైస్ కెప్టెన్ గొడుగు సునీల్, ఎండి జమీల్, అఫ్రోజ్, సమద్ ఇర్ఫాన్ షోయబ్ అబ్రార్, ముజ్జు సాధ్ హైమద్ అనీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లోనే ట్రాన్స్ఫార్మర్ ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని విద్యుత్ అధికారులు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్న కోర్పోల్ చెరువు ముందు తండాలో కులుసోత్ శంకర్ ఇంట్లో ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా ఉన్నప్పటికీ నాలుగు ఫీట్ల ఎత్తులో స్తంభానికి ట్రాన్స్ఫార్మర్ బిగించారని దానికి ఎలాంటి ప్రమాద హెచ్చరిక లేదు ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ లేదు అయినాప్పటికీ ఇంట్లో చిన్నపిల్లలు ఉన్నారని కుటుంబ సభ్యులు భయపడుతున్నా విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన తొలగించలేదని ఇప్పటికైనా తక్షణమే ట్రాన్స్ఫార్మర్ అక్కడనుండి తొలగించాలని కునుసోత్ శంకర్ మా పిల్లలు కుటుంబ సభ్యులు భయపడుతున్నారని విద్యుత్ ప్రమాదం జరుగుతే పూర్తి బాధ్యత విద్యుత్ అధికారులే వహించాలని ఇప్పటికైనా తక్షణమే ట్రాన్స్ఫార్మర్ తొలగించాలని కోరుతున్నాడు



# మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు

అంబరాన్నంటిన హెూలీ సంబరాలు
ప్రజా గొంతుక న్యూస్,(మార్చి14) సూర్యాపేట :

ప్రతి ఒక్కరి జీవితం రంగులమయం కావాలని 33వ వార్డు యువ నాయకులు మీలా వంశీ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని 33వ వార్డులో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో యువనాయకులు మీలా వంశీ స్వాతి సౌజన్యంతో హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ హెూలీ పండుగను జరుపుకుంటామని అన్నారు. సప్తవర్ణ శోభితమైన ఈ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. వార్డు ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలలో భాగంగా ఆ వార్డు చిన్నారులు, యవతీయువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు.చిన్నాపెద్దా కలిసి ఆడిపాడుతూ రంగులు పూసుకుంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర, చారి, మధుకర్, రవి, చల్లా భారతి, బిందు, తేజస్వి,విక్రమ్, కవిత, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# కొండారెడ్డి పల్లి గ్రామంలో హెూలీ సంబరాలు

బిఆర్ఎస్ పార్టీ మండల్ వైస్ ప్రెసిడెంట్ కానం ప్రేమ్ కుమార్ గౌడ్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని గ్రామస్తులకే కాకుండా... ఈ హెూలీ సందర్భంగా అందరూ సుఖశాంతులతో ఉండాలని చెప్పేసి ప్రేమ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు



# ఘనంగా హోలీ సంబరాలు..

హోలీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో హోలీ సంబరాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రంగుల పండుగ హోలీ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు.బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ వేడుకలో గ్రామంలోనీ యువత ఆనందంగా హోలీ సంబరాలు నిర్వహించుకోవడం జరిగింది.అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి సంతోషంగా ఉండాలనే సందేశాన్ని ఇచ్చే పండుగ హోలీ అని అన్నారు.హోలీ రంగుల శోభ ప్రజలందరి జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షించారు.చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నం రంగుల పండుగ అని అన్నారు. మళ్లీ వచ్చే సంవత్సరం ఇదే విధంగా హోలీ పండుగను ఆనందోత్సవలతో రంగుల హోలీ లాగా ప్రజల జీవితాలు ఆనందమయంగా పురాతన కాలం నుండి ఈ హోలీ వేడుకలు నిర్వహిస్తున్నారని అన్నారు.మన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు.ఈ వేడుకలలో భాగంగా చిన్నారులు,పెద్దలు ఉత్సాహంగా రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దిశా కమిటీ మెంబర్ జానకి రామ్ చౌహన్, చంద్రలింగం,ఉపాధ్యక్షులు పెరుమల వెంకటేష్,గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మహేష్ కుమార్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చలివేంద్ర మహేష్, వేపూరి గోపాల్,బైకాడి వెంకటేష్, బూత్ అధ్యక్షులు ధర్మ ప్రశాంత్,విలేకరులు శివకుమార్,పోలీస్ బృందం పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



దండు మల్కాపురం గ్రామంలో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఒకరినొకరికి రంగులు చల్లి హొళి శు భాకాంక్షలు తెలిపిన దేప శ్యాంసుందర్ ముదిరాజ్ హోలీ పండుగ శూభా సందర్భంగా గ్రామం లోని నాయకులు యువకలతో హోలీ సంబారాలు నిర్వహించిన మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్ గ్రామ మాజీ సర్పంచ్ ఎలువర్తి యాదగిరి కి మరియు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సుక్క రవిందర్ కి మరియు మాజీ రామలింగెశ్వర స్వామి దేవల చైర్మన్ కలగోని శ్రీదర్ గౌడ్ కి రంగుల చల్లి హొళి శుభాకాంక్షలు తెలిపారు ఈ వేడుకలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుర్ర శివ కుమార్ గౌడ్,ఈడ్డుల మహేందర్,యాదవ్ పల్లకాడు దర్శన్ గౌడ్,కంచర్ల మదుసుదన్ రెడ్డి,దౌడి లింగస్వామి, గుండ్ల లింగస్వామి,పక్కిరు వంశీదర్ రెడ్డి చిట్టంపల్లి మహేందర్,నెళ్ళికంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# పేరు గొప్ప ఊరు దిబ్బ

కష్టం ఇక్కడిది ...... ఫలితం ఎక్కడికో ప్రజా గొంతుక న్యూస్ మార్చి 13౼ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(చుంచుపల్లి )సింగరేణి సంస్థకు 140 ఏండ్ల గొప్ప చరిత్ర ఉంది. 1871లో, జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన డాక్టర్ కింగ్, ఖమ్మం జిల్లాలోని 'ఇల్లందు' గ్రామంలో బొగ్గు గనులను కనుగొన్నాడు. 23 డిసెంబరు 1920 నాడు, 'హైదరాబాద్ కంపెనీస్ ఛట్టం ప్రకారం, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా 'ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్.సి.సి.ఎల్) ' అనే పేరుతో ఏర్పడింది. 1920 డిసెంబరు 23న 'సింగరేణి లిమిటెడ్' కంపెనీగా మారింది.సింగరేణి లిమిటెడ్' సంస్థగా మారి ఈ డిసెంబరు 24నాటికి 103సంవత్సరాలు పూర్తి చేసుకొంది విషయం తెలిసింది ఇంత చరిత్ర కలిగిన సింగరేణి ప్రాంతాల్లో అభివృద్ధి మాత్రం కుంటూ పడిందనే చెప్పుకోవాలి సింగరేణి పై ఆధారపడిన ఎన్నో కంపెనీలు ఎన్నో ప్రాంతాలు అభివృద్ధిలో ముందుకు నడుస్తున్న సింగరేణి లో ఉన్న కార్మిక వాడలు ప్రారంభంలో ఎలా ఉన్నాయో ఇప్పుడు కూడా అలానే ఉన్నాయి మార్పు అంతంత మాత్రం గానే ఉన్నదని కార్మికుల నుండి బస్సులు వెలువెత్తుతున్నాయి ముఖ్యంగా సింగరేణి ప్రాంతమైన రుద్రంపూర్ నుంచి రామవరం వరకు ప్రధాన రహదారిపై అంధకారమే కొనసాగుతుంది నిత్యము ఈ ప్రధాన రహదారి నుంచి పుణ్యక్షేత్రమైన భద్రాచలం వరకు ప్రయాణికులు భక్తులు వెళ్తూ వస్తూ ఉంటారు ముఖ్యంగా సింగరేణి సింగరేణి బొగ్గు గనులు పనిచేసే కార్మికులు రాత్రి సమయాల్లో ఉద్యోగాల నిమిత్తం వెళ్తూ వస్తూ ఉంటారు కానీ ఆ మార్గాన్ని పట్టించుకోని నాధుడే కరువయ్యాడని కార్మికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కొత్తగూడెం నుంచి రామవరం వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసిన అధికారులు కార్మిక వాడలైన 14 నెంబర్ నుంచి రుద్రంపూర్ జిఎం ఆఫీస్ వరకు సరైన లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయటం మర్చిపోయారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి ఆ ప్రాంతాల్లో నామాత్రంగా కొన్నిచోట్ల సోలార్ లాంప్ లు ఏర్పాటు చేశారు ముఖ్యంగా కోల్డ్ టెస్టింగ్ ల్యాబ్ నుంచి పాలిటెక్నిక్ వరకు కనీస లైటింగ్ సిస్టం లేక రాత్రి సమయాల్లో రహదారులపై పశువులు పడుకొని ఉండటం వల్ల వాహనాలపై వెళ్లే ప్రయాణికులకు చీకట్లో కనపడటంతో ప్రమాదల గురి అవుతున్న సింగరేణి అధికారులు , ప్రభుత్వాధికారులు గాని పట్టించుకున్న పాపాన పోలేదు ఈ ప్రాంతాల నుంచి సింగరేణి బొగ్గు ఉత్పత్తి సాగిస్తున్న ఈ ప్రాంతాల నుంచే కార్మికులు కష్టపడి బొగ్గు ఉత్పత్తి చేసిన ఫలితం మాత్రం ఎక్కడికో చేరుతుంది ఈ ప్రాంతాలపై ఎందుకో సవతి ప్రేమను చూపిస్తున్న అధికారులు ప్రక్కన ఉన్న చంద్రుగొండ ప్రాంతానికి సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాట్లు చేసి రామవరం నుంచి కొత్తగూడెం వరకు లైటింగ్ సిస్టం ఉంది కానీ కార్మికులు నివసించే ప్రాంతాలకు మాత్రం సోలార్ లాంప్ లు వేసి చేతులు దులుపుకున్న రాని చర్చించుకుంటున్నారు సింగరేణి అధికారులు కొన్ని ప్రాంతాల్లో అసలు లైటింగ్ సిస్టమే లేదు కనుక అధికారులు గమనించి రాత్రి సమయంలో కార్మికులకు ఇబ్బంది కలగకుండా రామవరం నుండి రుద్రంపూర్ వరకు మెరుగైన లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కార్మిక సంఘాల నాయకులు కోరుకుంటున్నారు

# హెల్మెట్ లేకుండా తిరుగుతే ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు... సీఐ వెంకటేశ్వర్లు

మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్:)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో మరియు పడమటి తండా గ్రామంలో అవగాహన సదస్సు మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో... నిర్వహించడం జరిగింది మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... ఎవరైనా సరే మద్యం సేవించి బైకులు నడిపినట్లయితే.. కఠినమైన చర్యలు అలాగే హెల్మెట్ లేకుండా... బైక్ కి ఇన్సూరెన్స్ లేకుండా.. రోడ్ల పైన తిరిగినట్లయితే వాళ్లపై కేసు నమోదు తప్పకుండా చేస్తాం కొంచెం దూరమే కదా అని చెప్పేసి హెల్మెట్ లేకుండా వస్తే బయటికి అనుకోని పరిస్థితులలో ఏదైనా సంఘటన జరిగినట్లయితే... మీ ఇంట్లో భార్య పిల్లలు ఎదురు చూస్తారు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అలాగే ఇన్సూరెన్స్ ఉండాలి మైనర్ పిల్లలకి ఎవరైతే బైకులు ఇస్తారో. వాళ్ల తల్లిదండ్రుల పై కేసులో తక్షణమే నమోదు చేయడం జరుగుతుంది మరీ ఎక్కువగా మైనర్ యువత పెద్దపులి నాగారం గ్రామంలో పడమటి తండా గ్రామంలో నందు పల్లి గ్రామంలో... బైకులు చాలా వరకు నడుపుతున్నారు లైసెన్సులు లేకుండా. ఇన్సూరెన్స్ లైసెన్స్ లు లేకపోతే మాత్రం తప్పనిసరి చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... ఎస్సై మధు, ఎస్సై రాఘవేందర్, మహేశ్వరం పోలీస్ సిబ్బంది పాల్గొని ఈ యొక్క అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది

# విజయవంతమైన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్

జనసేన పార్టీ 12ఆవిర్భావ దినోత్సవం పిఠాపురం చిత్రాడ భారీ బహిరంగ సభ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతున్న జనసేన పార్టీ మధిర నియోజకవర్గం నాయకులు తాళ్లూరి డేవిడ్ ఈ సందర్భంగా తాళ్లూరి డేవిడ్ మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ 2014 మార్చి 14న తెలంగాణ గడ్డపైన జనసేన పార్టీ స్థాపించి గత 12 సంవత్సరాలు నుంచి వివిధ పార్టీలు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎన్ని అవమానాలు పెట్టిన ప్రజలే నా దేవుళ్ళు అని చెప్పేసి ప్రజల పక్షాన నిలబడుతూ ప్రజా సమస్యల పైన పోరాడుతూ ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్ప కూడా ప్రజల మధ్య ఉంటూ దేశ చరిత్రలోనే ఉమ్మడి ఎన్డీఏ ప్రభుత్వంలో జనసేన పార్టీకి ఎన్ని సీట్లు కేటాయించారో అన్ని సీట్లు 100 స్ట్రైక్ రేట్ తో గెలిపించుకొని జనసేన పార్టీని జాతీయ పార్టీగా తీసుకెళ్లారు తెలంగాణ రాష్ట్రంలో వివిధ పార్టీలకు ప్రయత్నం గా జనసేన పార్టీ అవతరించిందని వచ్చే 2029 ఎలక్షన్లో తెలంగాణ గడ్డమీద జనసేన జెండా ఎగురుద్దని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు కార్యక్రమంలో పగడాల రామారావు పెండ్లి తిరుపతి రావు హనుమాన్ నాగేశ్వరరావు మిరియాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# ఏ కే ఫౌండేషన్ జాబ్ మేళా కి విశేష స్పందన

విద్య,ఉపాధి కల్పన ద్వారనే సామాజిక అభివృద్ధి ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాదిు- కట్టెబోయిన అనిల్ కుమార్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: మార్చి:14

ఇంటర్వ్యూస్ కి హాజరూ కాని అభ్యర్థులకి వర్చువల్ ఇంటర్వ్యూ నిర్వహిస్తామని తెలిపిన కంపెని ప్రతినిధులు హాలియా పట్టణంలో శ్లోక స్కూల్ లో ఏ కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కి సాగర్ నియోజకవర్గం, మిర్యాలగూడ, దేవరకొండ, నల్లగొండ ప్రాంత నిరుద్యోగ యువతి యువకులు పాల్గొన్నారు. క్వస్ క్రాప్, ఫోక్సకాన్ కంపెని ప్రతినిధులు అభ్యర్థులకి కంపెనీ ప్రొఫైల్, జాబ్ ప్రొఫైల్ గురించి వివరించి ఇంటర్వ్యూస్ నిర్వహించారు ఎంపిక అయిన 50 మంది అభ్యర్థులకి ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ నియామాక పత్రాలు అందించారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్య, ఉపాధి కల్పన ద్వారనే సామాజిక వికాసం,అభివృద్ధి జరుగుతుంది కావున ప్రతి నిరుద్యోగ యువత నైపుణ్యాలు మెరుగుపరుచుకొని అవకాశాలు అందిపుచ్చుకోవాలని యువత అభివృద్ధికి ఏ కే ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు సునీల్ రావు, రాధిక, రాజిరెడ్డి, శ్లోక స్కూల్ అధ్యాపకుడు రాజేష్, తిమ్మాపురం మాజీ ఉప సర్పంచ్ తుమ్మరగోటి రమేష్ ఫౌండేషన్ సభ్యులు మన్నెం కోటి, మోకారాల అనిల్, మేకల మహేష్ యాదవ్, శేఖర్ గౌడ్, రావుల రాము యాదవ్, మోహన్ చారి, గంగుల అంజి యాదవ్, చరణ్ పెద్ద సంఖ్య లో యువత పాల్గొన్నారు

# పాంబండ పుణ్యక్షేత్రంలో రుద్ర హోమం

చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, కార్యనిర్వాహణ అధికారి బాల నర్సయ్య
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):





వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెల్కిచెర్ల శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో దేవాలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, కార్యనిర్వాహణ అధికారి బాల నర్సయ్య సమక్షంలో ఘనంగా రుద్ర హోమం జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. అనంతరం స్వామి వారి పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. దేవాలయ రుద్ర హోమం కార్యక్రమం ఘనంగా నిర్వహించి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సాయంత్రం పౌర్ణమిని పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారి గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ శ్రీ పెద్దిరాజు పెద్దమ్మ వార్షికోత్సవానికి బండారి

## గంగాధర్ కు ఆహ్వాన పత్రికా అందజేత.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 14:

మెదక్ జిల్లా.శివంపేట మండలం,అల్లీపూర్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పెద్దిరాజు పెద్దమ్మ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్ ని మర్యాదపూర్వకంగా కలిసి జరగబోయే అమ్మవారి వార్షికోత్సవాలలో పాల్గొనవలసిందిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లిపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మరియు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత.

వలిగొండ మార్చి 14 ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామ శివారులో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను మరియు అక్రమ ఇసుక డంపును శుక్రవారం పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన రెండు ఇసుక ట్రాక్టర్లు మరియు దాదాపు 35 టన్నుల ఇసుక డంపును పోలీసులు సీజ్ చేశారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని వలిగొండ ఎస్సై యుగేందర్ తెలిపారు.

# హోలీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

హోలీ సంబరాల్లో పాల్గొన్న అమ్రాబాద్ పంచాయతీ కార్యదర్శి పి.మల్లేష్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



హోలీ పర్వదినం సందర్భంగా శుక్రవారం పట్టణంలో హోలీ సంబరాల్లో అమ్రాబాద్ పంచాయతీ కార్యదర్శి పి.మల్లేష్,అన్నదమ్ముల ఫౌండేషన్ చైర్మన్ నేనావత్ దశరథం అలియాస్ రాయుడు రాథోడ్,కాట్రావత్ హరి రాథోడ్ లు పాల్గొని హిందూ బంధు మిత్రులకు,ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదమ్ముల ఫౌండేషన్ చైర్మన్ నేనావత్ దశరథం అలియాస్ రాయుడు రాథోడ్మాట్లాడుతూ హిందూ సంప్రదాయాల లో హోలీ పండుగ ప్రత్యేకమైనదని అయన అన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని అన్నారు. హోలీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. అమ్రాబాద్ పంచాయతీ కార్యదర్శి పి.మల్లేష్ మాట్లాడుతూ తీన్ మార్ కొట్టి అందరినీ ఉత్సహపరిచారు. చెడుపై విజయం సాధించిన సంతోషంతో చిన్న పెద్ద తేడా లేకుండా హోలీ సంబరాలను జరుపుకోవడం ఆనవాయితీ అని అన్నారు. ఎవరి మనోభావాలను కించపరచకుండా ప్రజలందరూ హోలీ పండుగను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పరమేష్, పి.రమేష్ రాథోడ్,డి.ఎస్ రాథోడ్, సిన్న రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం డి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పృథ్వీరాజ్ పుట్టినరోజు,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి, పటాన్చెరువు మార్చి 14,



ఎం డి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి పృథ్వీరాజ్ పుట్టినరోజు సందర్భంగా, ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అభిమానులకు ఆయన వద్దకు వచ్చిన కార్యకర్తలకు,రాష్ట్ర మరియు నియోజకవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ యువ నాయకుడు, ఎం డి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి పృథ్వీరాజ్,రంగుల హోలీ పండుగ మన జీవితంలో నూతన రంగులు నింపాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు పటాన్చెరువు నియోజకవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు , వసంతకాలం రాకను మరియు చెడుపై మంచి విజయాన్ని జరుపుకునే ఈ పండుగ మన జీవితంలో రంగులతో నిండి ఉండాలని ఆకాంక్షించారు. ఐక్యత, ప్రేమ మరియు సోదరభావం యొక్క ప్రాముఖ్యతను తెలిపే ఈ హోలీ పండుగ అందరూ కలిసి వచ్చి ఆనందం మరియు ఉత్సాహంతో జరుపుకోవాలని కోరారు. హోలీ అనేది జీవితం, ప్రేమ మరియు రంగుల వేడుక. ప్రేమ, దయ మరియు కరుణను వ్యాప్తి చేద్దాం మరియు ఈ ప్రపంచాన్ని మరింత అందమైన మరియు సామరస్యపూర్వక ప్రదేశంగా మారుద్దాం అని అన్నారు. ఇతరులకు లేదా పర్యావరణానికి హాని కలిగించే ఏ చర్యలను నివారించి, పండుగను సురక్షితంగా మరియు బాధ్యతాయుతంగా జరుపుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ ఆధ్వర్యంలో.... హోలీ సంబరాలు

మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్.... ఆధ్వర్యంలో పెద్దపులి నాగారం గ్రామంలో హోలీ సంబరాలు ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.... మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ మాజీ ఎంపీపీ గుండె వెంకటేష్ ఆధ్వర్యంలో...హోలీ పండుగ ఘనంగా నిర్వహించారు చిన్న పెద్ద అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు హోలీ అంటే అందరికీ సరదా అని పిల్లలనుంచి పండు ముసలి వరకు రంగులు చల్లుకుంటూ ఆ లింగనం చేసుకుంటారు మనసులో చెడును దహనం చేసేదే హోలీ హోలీ పండుగ జరుపుకోవడానికి తెలంగాణలో చాలా ప్రాంతాలలో హోలీ కి ఒకరోజు ముందు కూడలల్లో కట్టెలు పేర్చి కామదానం చేశారు కామ దహనం చేసిన బూడిదను పెట్టుకొని తెల్లారి స్థానం మర్చటి ఆచారంగా ఉంది పిల్లలు పిల్లలు భయపడుతున్నట్టయితే కాముని బూడిది పెడతారు ఇంకొక్క పురాణ కథ కూడా ఉంది హోలీ రోజు శ్రీకృష్ణుడు గోపికలతో కలిసి బృందావనంలో పువ్వులతో రంగుల ఉత్సవాన్ని జరుపుకునేందుకు భావిస్తారు ఇలా రంగులు పూలు చల్లుకోవడం ద్వారా ప్రేమ సాభాగ్యల వెల్లి ఇదుస్తాయని నమ్మకం కృత్రిమ యోగంలో రఘునాథుడు దాని సూర్యవంశ మహారాజు ఉండేవాడు ఓ రోజంతా ప్రజలు వచ్చి పోలిక అనే రాక్షసి తమ తమ పిల్లల బాధిస్తుందని మొరపెట్టుకుంటారు ఆ సమయంలో అక్కడ ఉన్న నారద మహర్షి ఎటు పౌర్ణమి రోజు ఓరికను పూజిస్తే బాధలు తొలగిపోతాయని తెలుపుతాడు ఆ పూజలు పగటివేల చేస్తే కష్టాలు వస్తాయని రాత్రివేళ నిర్వహించాలని వివరిస్తాడు ధోళిక అంటే ఉయ్యాలని అర్థం కూడా ఉంది మాసం పూర్ణం స్థితిలో బాలకృష్ణుని ఉయ్యాల వేసినట్టు పురాణాలు తెలుపుతున్నాయి పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో హోలీ రోజు కృష్ణుడు ప్రతిమను ఉయ్యాలలో వేసి డోలు కృత్వ జరుపుతారు కృష్ణుడు కూడా రాదను ఊయాలో పెట్టి రంగులు పూస్తున్నట్లు చెబుతారు హిందువులు వసంత కాలంలో వచ్చే పండుగను భారతదేశంలోనే కాకుండా నేపాల్ బంగాళాదేశ్ ప్రవసి భారతీయుల కూడా జరుపుకుంటారు చెడుపై మంచి సాధించి విజయాన్ని కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు




# గ్రూప్ 2 సాధించిన గోపాలరావును అభినందించిన బీపీ నాయక్

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి
మంద అశోక్





జాతీయస్థాయిలో అత్యున్నత ఉద్యోగాలు సాధించే సత్తా మన గ్రామీణ యువతకు ఉంది. బీపీ నాయక్ నిర్దేశమైన లక్ష్యంసరైన ఏకాగ్రత పట్టు వీడని ప్రయత్నంతో ఏదైనా సాధ్యమే బోనకల్ మండలం జానకిపురం నుండి గ్రూప్ 2 ఫలితాల్లో 652 ర్యాంకు సాధించి అత్యున్నత ఉద్యోగాన్ని సాధించిన కోట గోపాల్ రావు ను శాలువతో సత్కరించి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ యువనేత బిపి నాయక్ స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బీపీ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి అత్యంత ప్రతిభ చూపిస్తూ రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీ పరీక్షలలో సత్తా చాటడం నిజంగా శుభ పరిణామం అని, గోపాలరావు చేసిన కృషి అభినందనీయమని గ్రూప్ 1 కూడా సాధించాలని అభిలాషించారు. ఈ సందర్భంగా గోపాలరావు తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి సన్మానించారు. సరైన ఏకాగ్రత పట్టుదలతో కూడిన ప్రయత్నం నిర్దేశమైన లక్ష్యం ఉంటే ఏదైనా సాధ్యమేనని యువతను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో అనమర్ది వెంకటేశ్వరరావు తన్నీరు నరసింహారావు గోగుల వెంకటేశ్వర్లు గంగుల పాపారావు, బీరెల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ యూత్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో రామాలయం వద్ద స్నేహ యూత్ ఆధ్వర్యంలో హోలీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఉత్సవంలో భాగంగా ఉట్లు చిన్న పిల్లల చేత కొట్టించడం జరిగినది చిన్న పిల్లలు పెద్దలు అందరూ కలిసి డాన్సులు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ ఉట్లు కొట్టిన తర్వాత 500 రూపాయలు బహుమతిగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ అధ్యక్షులు గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి చింతల తిరుమల్ రెడ్డి తొర్పునూరు మల్లేశం పరమేష్ ఆదిమూలం శ్రీనివాస్ మామిడి రాములు మామిడి శివ చింతల శశిధర్ రెడ్డి ఓరుగంటి వెంకటేష్ మౌతాల రాకేష్ యాట కిరణ్ పాలకూర గణేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే శంకరన్నకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన గోద మాధవులు యాదవ్

షాద్ నగర్ 9వ వార్డ్ లో హోలీ సంబరాలు:లి కాలనీ వాసులతో కలిసి హోలీ జరుపుకున్న గోద మాధవులు యాదవ్: ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



షాద్ నగర్ మున్సిపాలిటీ 9వ వార్డ్ పరిధిలోని మల్లికార్జున కాలనీ, భగీరథ కాలనీ, బీరప్ప కాలనీ, జి.ఎస్.ఆర్. కాలనీ, ఆదర్శ కాలనీ, జి.హెచ్.ఆర్. కాలనీ, శ్రీహర్ష కాలనీ, హాజీపల్లి రోడ్ తదితర ప్రాంతాలలో హోలీ సంబరాలను 9వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గోద మాధవులు యాదవ్ నేతృత్వంలో కాలనీ వాసులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, ఆంజనేయులు, అక్షయ్, శంకర్ గణేష్, జయవర్ధన్, మల్లేష్, రాము, ప్రతాప్ రెడ్డి, రమేష్, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, శ్రవణ్, రంజిత్, గౌరీ, మాధవ్ రెడ్డి, గోద మాధవులు యాదవ్, పాలకొండ సందీప్ గౌడ్, మానపాటి ప్రదీప్ కుమార్, సుదర్శన్ గౌడ్, మంగులాల్ నాయక్, సోంపురి రవీందర్, ముదిరాజ్, పరంధాములు యాదవ్, వడ్ల హేమంత్ కుమార్, వడ్ల భవాని శంకర్, మనోహర్ రెడ్డి, కృష్ణారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, లింగారెడ్డి, పాండు నాయక్, మనోహర్, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోద మాధవులు యాదవ్ మాట్లాడుతూ, "హోలీ పండుగ అనేది సమాజంలోని విభిన్న వర్గాల మధ్య స్నేహభావాన్ని మరియు ఐక్యతను పెంపొందించడానికి ఒక గొప్ప అవకాశం. ఈ పండుగ అందరికీ సంతోషం, ఆరోగ్యం మరియు శాంతిని తెచ్చుగాక" అని శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి శాసనసభ్యత్వాన్నిరద్దుచేయాలి

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం ప్రజా గొంతుక న్యూస్,(మార్చి14) సూర్యాపేట:



తెలంగాణ శాసనసభ దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అసెంబ్లీలో అనుచితంగా వ్యాఖ్యలు చేసిన మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద శుక్రవారం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేసిన జగదీష్ రెడ్డి హుందాతనంగా వ్యవహరించుకుండా స్పీకర్ ని అవమానించేలా సభా సాంప్రదాయాలు ఉల్లంఘించేలా వ్యాఖ్యలు చేయటం ప్రజాస్వామ్యంలో తగదన్నారు. సభను పక్కదారి పట్టించేలా వ్యవహరించిన జగదీశ్ రెడ్డి పై ఎథిక్స్ కమిటీ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్ రెడ్డి శాసనసభ్యులుగా ఉండే అర్హత లేదని తక్షణమే దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను ప్రస్తావించాల్సిన చట్ట సభలో ఒక ప్రజా ప్రతినిధిగా ఇలా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. మొదటినుండి బిఆర్ఎస్ పార్టీ దళితులను అవమానిస్తూనే ఉన్నదని తెలిపారు. తక్షణమే జగదీష్ రెడ్డి శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న, వల్దాస్ దేవేందర్, జ్యోతి కరుణాకర్, నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, ముదిరెడ్డి రమణారెడ్డి, దొంతి రెడ్డి సైదిరెడ్డి, ఫారుఖ్, పిల్లల రమేష్ నాయుడు, పాలడుగు పరశురాములు, ధర్మా, తదితరులు పాల్గొన్నారు.

# లింగం ధన గ్రామంలో హోలీ సంబరాలు రంగులు, పాటలు, నృత్యాలతో యువకులు హోలీ

సామాజిక ఐక్యతకు హోలీ పండుగ: సింగల్ విండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్ ప్రజా గొంతుక,/కేశంపేట



లింగం ధన గ్రామంలో హోలీ పండుగను ఘనంగా జరుపుకున్న యువకులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింగల్ విడో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ, హోలీ పండుగ సమాజంలోని విభిన్న వర్గాల మధ్య స్నేహభావాన్ని, ఐక్యతను పెంపొందించడానికి ఒక గొప్ప అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు రంగులతో, పాటలతో, నృత్యాలతో హోలీ సంబరాలను జరుపుకున్నారు. గ్రామస్థులు, యువకులు కలిసి ఈ పండుగను జరుపుకోవడం వల్ల సమాజంలోని సామరస్యం మరియు సహభావం మరింతగా పెరిగిందని మధుసూదన్ గౌడ్ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "హోలీ పండుగ అనేది కేవలం రంగుల పండుగ మాత్రమే కాదు, ఇది మనలోని విభేదాలను మరచి, ఐక్యతతో జీవించడానికి ఒక అవకాశం. ఈ పండుగ అందరికీ సంతోషం, ఆరోగ్యం శాంతిని తెచ్చుగాక" అని ఆశీస్సులను తెలిపారు.

# రాష్ట్ర ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

ఉమ్మినేని రమేష్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు.
ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హోలీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. హోలీ హిందూ సాంప్రదాయాలలో ఒక ముఖ్యమైన పండుగ. ఈ రంగుల పండుగ ప్రజలందరికీ ఆనందాన్ని, సౌహార్దాన్ని కలిగించే పర్వదినం. హోలీ పండుగ అందరికీ సంతోషాన్ని అందించి సమాజంలో ఐక్యత భ్రాతృత్వ భావాలను పెంపొందించాలి. వివిధ రంగుల మాదిరిగా మన జీవితాల్లోనూ శాంతి ఆనందం ప్రేమ సమృద్ధిగా వెల్లివిరియాలి అని కోరుకుంటూ అలాగే ప్రజలు హోలీని ఆనందంగా సురక్షితంగా పరస్పర గౌరవంతో జరుపుకోవాలని కోరుకుంటున్నాను.



# ఘనంగా హోలీ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

హోలీ పండుగ పురస్కరించుకొని హైద్రాబాద్ లో కాలని వాసులతో కలిసి హోలీ ఆడిన సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో హోలీ వేడుకలను జరుపుకోవాలని హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ హోలీ వేడుకల్లో పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ సంబరాల్లో పాల్గొన్న నాగం వర్షిత్ రెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:మార్చి:14



నల్గొండ పట్టణంలోని కలెక్టర్ బంగ్లా లో హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి.. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎస్పీ శరత్ చంద్ర పవర్, డీఎస్పీ శివరాంరెడ్డి , జిల్లా సిఐలు ,ఎస్సైలు తో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొన్న బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి పాల్గొన్నారు...



# రాష్ట్ర ప్రజలకు రొడ్డ అజయ్ కుమార్ హోలీ శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. హోలీ సందర్భంగా వరుణ్ ఇంక్లావ్ లో హోలీ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలీ స్ఫూర్తిగా మంచిని స్వీకరిస్తూ చెడును తొలగిస్తూ అందరూ కలిసి మెలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదమ్మ,మంగ, అఖిల,జ్యోతి,ఈశ్వరి,దేవి,స్వీటీ,మణి శరన్ తేజ్, మణి ధ్రువన్ తేజ్,మణి వరుణ్ తేజ్, దశరథ్,లక్ష్మయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా,ఎమ్మెల్యే జారె

ప్రజా గొంతుక మార్చి 14 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి



దమ్మపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు,స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ. దమ్మపేట మండలంలో పర్యటించరు మందుగా నాచారం గ్రామంలో జగదాంబ సమేత జయలింగేశ్వరస్వామి జాతర మహోత్సవాలు మరియు మొద్దులగూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఏకుల పోతమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆసన్నగూడెం గ్రామంలో బేతిని బ్రహ్మజీ కుమారుడి వివాహం ఇటీవల జరగగా వారి ఇంటికి వెళ్లి పవన్ కుమార్-నాగవతి నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ముష్టిబండ గ్రామంలో కాకర్ల గంగాధర్ కుమార్తె హంపి. వివాహ వేడుకకు హాజరై నూతన వదువును ఆశీర్వదించారు. దమ్మపేట మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకులు రొయ్యల కుమార్ అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా హోలీ సంబరాలు

ప్రజా గొంతుక న్యుస్/ చౌటుప్పల



చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామములో వాడవాడల హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. రంగులతో చిన్న పెద్ద అనే తేడా లేకుండా హోలీలో పాల్గొని హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చిన్నలు కేరింతలు వేస్తూ ఆటపాటలతో గంతులు వేస్తూ హోలీలో పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి14) సూర్యాపేట:




ప్రతి ఒక్కరి జీవితం రంగుల మయం కావాలని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గోళ్లమూడి రమేష్ బాబు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టు మిత్రులతో కలిసి హోలీ సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కులమతాలకు అతీతంగా యావత్ జాతి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా హోలీని జరుపుకుంటారని అన్నారు. ప్రతి ఒక్కరూ రసాయనాలతో కూడిన రంగులతో కాకుండా సహజ రంగులతో హోలీ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. ఈ హోలీ వేడుకల్లో జర్నలిస్టులు బచ్చు పురుషోత్తం, ఉయ్యాల నరసయ్య, మల్లికార్జున్, దుర్గం బాలు, దోసపాటి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టును, మున్సిపల్ను తప్పుదోవ పట్టిస్తున్న కొందరు వ్యక్తులు

- నేను కొనుగోలు చేసిన భూమి లోకి వచ్చి దౌర్జన్యం చేస్తున్నారు
- రూపాయి రూపాయి కూడగట్టి భూమిని కొనుగోలు చేశాను
- అధికారులు న్యాయం చేయాలి - కామారెడ్డి. ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్.




కామారెడ్డి జిల్లా కేంద్రంలో 22 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన భూమిని నాది అంటూ కొందరు నా స్థలంలోకి వచ్చి నాపై దౌర్జన్యం చేస్తున్నారని 86 సంవత్సరాల వయసు గల వృద్ధుడు, రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు పోకల శంకర అనే వ్యక్తి తన ఆవేదనను తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీ ఐదో నెంబర్ వార్డులో తాను 22 సంవత్సరాల క్రితం 200 గజాల స్థలాన్ని అన్ని ఆధారాలతో తేదీ 16 - 8 - 2003లో కొత్త లక్ష్మీనారాయణ వద్ద కొనుగోలు చేయడం జరిగిందని, కానీ కొందరు గుండాలు భూసేకరణ మోసపూరిత పత్రాలను సృష్టించి న్యాయస్థానానీ, మున్సిపల్ అధికారులను తప్పుదోవ పట్టించి తనకు అన్యాయం చేయాలని చూస్తున్నారన్నారు. ఈ స్థలాన్ని 16/8/2003 నా స్థలానికి ఓనర్ గా ఉన్న కోత్త లక్ష్మీనారాయణ వద్ద నం 2255/2003 నుండి ఆస్తిని కొనుగోలు చేసాము, ఈ లక్ష్మీనారాయణ అనే వ్యక్తి అంతకుముందు డి ఎం ఇమానియాల్ వద్ద తేదీ 4 - 6 - 1977లో కొనుగోలు చేశాడని,ఇమానియాల్ మొట్టమొదటగా అసలైన పట్టాధార్ ఖాజా హమీద్ అలీ నుండి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. డీడి 3241/1977 నుండి కొనుగోలు చేసిన విక్రేతల వద్ద నుండి తీసుకున్న ప్రతి లింకు డాక్యుమెంట్లు నా తన వద్ద ఉన్నాయన్నారు. మేము 2014 లో ఇంటిని నిర్మించడానికి అనుమతి సంఖ్య %+1/278/దీూ%/278/2014 ద్వారా ఇల్లు నిర్మించుకోవడానికి మున్సిపల్ అనుమతిని పొందాము. నాకు వృద్ధాప్యం రావడం, ఆర్థిక పరిస్థితుల కారణం, మా పిల్లలు అమరికలో ఉండడం కారణంగా ఇంటి నిర్మాణాన్ని నిర్వహించలేకపోయాము అన్నారు. నేను కారు పార్కింగ్ కోసం పాత కార్ షెడ్ వేసుకోవడం జరిగిందని, అది ఈ మధ్య కాలంలో వర్షం, గాలుల వల్ల పాడైపోయింది. అనుమతి పొందిన తర్వాత మేము ప్లాట్ను శుభ్రం చేసి చుట్టూ గోడలు, కంచెను నిర్మించాము. మేము ఎవరితో ఎలాంటి గొడవలు పెట్టుకోకుండా మా స్థలంలో మేమున్నామన్నారు. కొందరు వ్యక్తులు కావాలని ల్యాండ్ మాఫియా తో కలిసి తనను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,1972 నాటి ఓ ఎస్ నెంబర్ 727లోని 2003 యొక్క ఈపి నంబర్ 2 ను తప్పుగా ఉపయోగిస్తూ దీనికి పూర్తిగా సంబంధం లేని, మా భూమితో సంబంధం లేదు, మా ప్రాంతంలో అమ్ముడుపోని ఓపెన్ ప్లాట్లు లేవు. ఈ పి 2/2003లో లేదా మా భూమిపై అసలు పట్టాధారు విక్రయించిన, మా భూమి మినహా చుట్టుపక్కల ఉన్న అన్ని గృహాలకు సంబంధించిన వారితో మాకు ఏవైనా చట్టపరమైన వివాదాలకు సంబంధించి మాకు ఎక్కడా ఆందోళన లేదన్నారు. జిల్లా కలెక్టర్, ఆర్ డి వో లు తమకు న్యాయం చేయాలని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పోకల శంకర్ అధికారులను కోరుతున్నాను అన్నారు.అధికార పార్టీ అండతో నకిలీ పత్రాల సృష్టించారు. అప్పుడు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అధికారాన్ని ఉపయోగించుకొని మున్సపల్ అధికారులను తప్పుదోవ పట్టించి తప్పుడు ఇపీ కాగితాలు సృష్టించుకుని 200 గజాల ప్లాటు ఉంటే 220 గజాల ప్లాటు అని ప్లాట్ కు పర్మిషన్ తీసుకోవడం జరిగిందని, ఆ తర్వాత మున్సిపల్ అధికారులు తాము ఇచ్చినది తప్పుడు పర్మిషన్ అని మునిసిపల్ అధికారులె జనవరి 27,2025 న ప్రోసిడింగ్ నెంబర్ %+1/1283/భూ/జఖ%/2024 తో రద్దు చేయడం జరిగిందన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంగా కొందరు గుండాలు భూమాఫియాగా ఏర్పడి మాలాంటి వ్యక్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అలాంటి వారి నుండి తమను ప్రభుత్వమే రక్షించాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు.

## ఖబర్దార్ నన్నపనేని... నోరు అదుపులో పెట్టుకో

నాయిని రాజేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదు-నాయిని రాజేందర్ రెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోం
-వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు కలకోట్ల యాకుబ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(నవీన్):నన్నపునేని నరేందర్ నోరు అదుపులో పెట్టుకో.. ఖబర్దార్ అంటూ వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు కలకోట్ల యాకూబ్ హెచ్చరించారు.గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి రథసారథిగా కాంగ్రెస్ పార్టీకి ఆణిముత్యంలా వెలుగొందుతున్న హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి నన్నపనేని నరేందర్ కు లేదని,నన్నపనేని నరేందర్ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని హితువు పలికారు.నన్నపనేని నరేందర్ స్థాయి కార్పొరేటర్ కు ఎక్కువ ఎమ్మెల్యేకు తక్కువ అన్న విషయం గ్రహించాలని ఎద్దేవా చేశారు.ఫామ్ హౌస్ అధినేత కేసీఆర్ కు బానిసలాగా ఉంటూ ఎదిగిన నన్నపనేని నరేందర్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమని,నాయిని రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా చేసిన అనుభవం అంత కాదు నీ రాజకీయ జీవితం అనేది గుర్తుంచుకొని మాట్లాడితే మంచిదని లేదంటే మరోసారి నాయిని రాజేందర్ రెడ్డిని విమర్శిస్తే జిల్లా ప్రజలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని కలకోట్ల యాకుబ్ అన్నారు.



## మహబూబాబాద్ పర్యటనలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

ప్రజా గొంతుక/ మహబూబాబాద్:



రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మహబూబాబాద్ పట్టణంలోని రామచంద్రపురంలో గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ స్వగృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా, వారు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ సతీమణి శ్రీమతి మంజులకి ఇటీవల హైదరాబాద్ లోని కేర్ హాస్పిటల్ లో సర్జరీ అయినట్లు తెలుసుకున్న జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వివరంగా తెలుసుకుని భరోసా కలిపించారు. ఈ సందర్భంగా, వారు కుటుంబ సభ్యులతో మంచి సంభాషణను కొనసాగించారు వారికి మద్దతు తెలిపారూ.ఈ సందర్భంగా, జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రజా సేవా కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందుండే వ్యక్తిగా గుర్తింపు పొందారు. వారి ఈ పర్యటన మహబూబాబాద్ ప్రాంతంలోని ప్రజలకు మరింత సన్నిహితంగా ఉండటానికి ఒక ఉదాహరణగా నిలిచింది. జ్ఞానేశ్వర్ ముదిరాజ్ యొక్క ఈ మానవతా స్పర్శ మరియు సేవా భావన ప్రజల మనసుల్లో గట్టి ముద్ర వేసింది. వారి ఈ ప్రయత్నాలు ప్రాంతీయ ప్రజలకు ఆశ్వాసన కలిగించాయి. ఈ సందర్భంగా, జ్ఞానేశ్వర్ ముదిరాజ్ యొక్క సన్నిహితత మరియు సేవా భావన ప్రజల మనసుల్లో గట్టి ముద్ర వేసింది. వారి ఈ ప్రయత్నాలు ప్రాంతీయ ప్రజలకు ఆశ్వాసన కలిగించాయి.

## విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో హోలీ పండుగ సంబరాలు

ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ (మార్చి,14)

జిల్లా కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో హోలీ రంగుల పండుగను చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఆనందంగా ఆహ్లాదకరంగా పట్టణ పురవీధుల్లో ర్యాలీగా నిర్వహించి మహాద్భుతంగా జరుపుకున్నారు.ముందుగా విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయం కురుమవాడ నందు అందరూ కలుసుకొని సంతోషంగా రంగులను రుద్దుకొని ఉత్సాహంగా ఉల్లాసంగా హోలీ రంగోలి కార్యక్రమం మొదలుపెట్టారు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా నాయకులు దిగోజు నరసింహ చారి,నారోజు రామేశ్వర చారి,దీగోజు సాంబచారి ల ఆధ్వర్యంలో సంఘ పెద్దలు బతోజు సిద్ధిరాములు,శాతెల్లి రాజు,సరబోజు రాజు,చెల్లోజు నవీన్,ముమ్మాడి గణేష్,కాసోజు సంతోష్,కాలూరి మల్లికార్జున్ సుమారు 20 మంది సభ్యుల ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించి కలిసిన వారందరికీ కొత్త పాత తేడా లేకుండా హోలీ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా హోలీ పండుగను జరుపుకున్నారు.



## శివంపేట మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 14:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో హోలీ పండుగ రోజున గ్రామ ప్రజలందరూ కలిసి హోలీ సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో భాగంగా భాజా భజంత్రీలతో గ్రామ ప్రజలందరికీ కలుపుకొని అందరిపై రంగులు జల్లుతూ ఆనందోత్సవాల మధ్య హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎంజి యువసేన సభ్యులు,గ్రామ ప్రజలు,పిల్లలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని పండుగను సంతోషాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హోలీ సంబరాలు కుల,మత బేధాలు లేకుండా అందరూ జరుపుకుంటాము, అందులో భాగంగా ఈరోజు కూడా హోలీ పండుగ అందరిని కలుపుకొని అందరి సంతోషంతో చాలా బాగా జరుపుకున్నామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.





## రాష్ట్ర ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

ప్రజా గుంతక న్యూస్ రిపోర్టర్ ఇరుగు పుల్లారావు.
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హోలీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.హోలీ హిందూ సాంప్రదాయాలలో ఒక ముఖ్యమైన పండుగ. ఈ రంగుల పండుగ ప్రజలందరికీ ఆనందాన్ని, సౌహార్దాన్ని కలిగించే పర్వదినం. హోలీ పండుగ అందరికీ సంతోషాన్ని అందించి సమాజంలో ఐక్యత భ్రాతృత్వ భావాలను పెంపొందించాలి. వివిధ రంగుల మాదిరిగా మన జీవితాల్లోనూ శాంతి ఆనందం ప్రేమ సమృద్ధిగా వెల్లివిరియాలి అని కోరుకుంటూ అలాగే ప్రజలు హోలీని ఆనందంగా సురక్షితంగా పరస్పర గౌరవంతో జరుపుకోవాలని కోరుకుంటున్నాను.



# ఆనందోత్సాహాల మధ్య హోలీ వేడుకలు ....

రంగుల పండుగను ఆనందంగా జరుపుకున్న ప్రజలు ... ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించిన పోలీస్ శాఖ ....ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్





ఆనందోత్సాహాల మధ్య ప్రజలు అంగరంగ వైభవంగా హోలీ పండుగను చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజలందరూ అత్యంత ఉత్సాహంతో జరుపుకున్నారు.శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రతి వీధి వీధి రంగుల మాయంతో ఆనందోత్సాహాల మధ్య విరాజిల్లుతూ కనిపించింది .హోలీ పండుగ సందర్భంగా పోలీస్ శాఖ వారు 24 గంటల ముందే మద్యం దుకాణాలకు హెచ్చరికలు జారీ చేసి పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు .హోలీ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు పండుగలో పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జమ్మికుంట పట్టణంలోని వివిధ రంగాలకు చెందిన కార్మికులు ఆనంద ఉత్సవాల మధ్య హోలీ పండుగ జరుపుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని ఆలింగణం చేసుకున్నారు .టీ డబ్ల్ జె ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు ...తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు చౌడమల యొహన్ ,ఎ బూసి సంపత్ ఆధ్వర్యంలో శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రెస్ క్లబ్ లోహోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు .అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరూ కులమత తారతమ్యం లేకుండా ఆనందోత్సాహాల మధ్య హోలీ పండుగ నిర్వహించుకోవడం ఆనందదాయకమని ,హోలీ పండుగ రోజు ప్రజలు రసాయనిక రంగులను వాడకుండా ప్రకృతి రంగులను వాడి ఆనందంగా హోలీ పండుగ జరుపుకోవడం ఆనందదాయకమని ,ప్రతి ఒక్కరు సుఖశాంతులతో తమ జీవితాలను రంగుల మాయంగా ఉంచుకొని ముందుకు వెళ్లాలని ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు .

# బడ్జెట్ లో వద్దిపేట చెక్ డ్యామ్ కి నిధులు కేటాయించాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



అగ్నిమాపక కేంద్రం ,డిగ్రీకళాశాల ఏర్పాటుపై బడ్జెట్ సమావేశాలలో ప్రకటనచేయాలిసిపియం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మార్చి19న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టే బడ్జెట్ లో వద్దిపేట చెక్ డ్యామ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని అలాగే తాలిపేరు ప్రాజెక్టు అదనపు గేట్లు నిర్మాం,ప్రాజెక్టు ఆధునీకరణకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలని సిపియం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.సిపియం మండలకవ్నిటి సమావేశం కారం నరేష్ అద్యక్షతన బియస్ రామయ్య భవన్ లో జరిగింది.సమావేశంలో మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడారు.ఏజన్సీ ప్రాంతమైన చర్ల మండలం అభివృద్ధికి వద్దిపేట చెక్ డ్యామ్ చాలకీలకమైన ప్రాజెక్టు అని అటువంటి ప్రాజెక్టు పట్ల ప్రభుత్వాలు తీవ్ర వివక్షత చూపుతున్నాయని అన్నారు .భద్రాచలం నియ్జెజకవర్గం వ్యవసాయ అభివృద్ధికి వరప్రదాయని తాలిపేరు ప్రాజేక్టు అని అన్నారు.15 సంవత్సరాలు గా తాలిపేరు ప్రాజెక్టు అదనపు గేట్లు నిర్మాణపనులు అసంపూర్తిగా వున్నాయని ఇందుకు అవసరమైన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రాజెక్టు పూడిక తీయటం కుడి ఎడమ కాలువలు చివరివకు పూడిక తీసి రైతులకు నీరు అందిచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈబడ్జెట్ సమావేశాలలోనే చర్ల మండలకేంద్రంగా అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు .తరుచువేసవికాలంలో అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి.లక్షల రూపాయల ప్రజల ఆస్థులు అగ్నికి ఆహుతి అవుతున్నాయని అన్నారు.ప్రజల ఆస్థులకు రక్షణ కల్పిచేందుకు అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకులబడ్జెట్ సమావేశంలో ప్రకటన చేయాలని సిపియం జిల్లాలకార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.వచ్చేవిధ్యాసంవత్సరంనుండి చర్లలో ప్రభుత్వడిగ్రీకళాశాల ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు.చర్లమండకేంద్రాన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు నిలయంగా మార్చి ఎడ్యూకేషన్ హబ్ గా తీర్చిదిద్దాలను సిపియం డిమాండ్ చేసింది.ఈసమావేశంలో సిపియం పార్టీచేస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులై సత్యానారయణ పురంగ్రామంనుండి జజ్జరి నాగమణి,సావిత్రి,సమ్మక్క,చర్ల నాయకుల కాలనీకి చెందిన కండెల పోశాలు సిపియం పార్టీలో చేరారు .వీరికి పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చావెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.బ్రహ్మాచారి,మండలకార్యదర్శి,మచ్చారామారావు పార్టీకండువాలు కప్పి పార్టీలోకిఆహ్వానించారు.ఈకార్యక్రమంలో పార్టీమండలకమిటిసభ్యులు పొడుపుగంటి.సమ్మక్క,బందెలచంటి,పామరుబాలాజి,దొడ్డిహరినాగవర్మ,తాటినాగమణి,శ్యామలచంద్రం,వరలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# మద్యం వ్యాపారుల నయా దందా

ఏజెన్సీ గ్రామాలలో కొట్టు,కొట్టు కు ఏరులై పారుతున్న మద్యంమద్యానికి బానిస అవుతున్న గ్రామీణ యువత
బెల్ట్ షాపుల రద్దు కై ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలి పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు
ప్రజా గొంతుక మార్చి 14 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రధినిధి



ములకలపల్లి మండలంలో వైన్ షాపుల వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి,బెల్ట్ షాపుల దందా విచ్చలవిడిగా కొనసాగుతున్న పరిస్థితి ములకలపల్లి మండల కేంద్రంలో నెలకొంది.మండల పరిధిలో ములకలపల్లి లో రెండు వైన్స్ షాపులు అయితే ఒకటే సిండికేట్ షాపుగా,జగన్నాధపురం లో రెండు వైన్స్ షాపులు అయితే ఒకటే సిండికేట్ షాపు గా మొత్తం నాలుగు షాపులకు బదులు రెండు మద్యం దుకాణాల ను మద్యం వ్యాపారులు నడిపిస్తూన్నారు.ములకలపల్లి మండల కేంద్రం ఉండాల్సిన వైన్స్ షాపులు కిలోమీటర్ల దూరం ఉండటంతో మద్యం ప్రియులు ఇబ్బందులు పడుతున్నారని మద్యం ప్రియులు వాపోతున్నారు.వైన్స్ దుకాణాలను గ్రామానికి దూరం ఉంచి,మండల కేంద్రం లో బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూన్నారని,బెల్ట్ షాపులను ఆశ్రయించడం వల్ల ఒక మద్యం బాటిల్ పై 20 నుంచి రూ 30,ఫుల్ బాటిల్ కి రూ 50 నుండి 100 రూ వరకు అదనంగా వసూలు చేస్తున్నారని మద్యం ప్రియుల నుంచి ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి.మండలం లో ఉన్న నాలుగు మద్యం దుకాణాలు సిండికేట్ అయ్యి బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ బెల్ట్ షాపుల ద్వారా మద్యం ప్రియుల జేబులను ఖాళీ చేస్తున్నారని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు.మద్యం దుకాణాల వ్యాపారుల దందా జోరుగా సాగుతోంది.ఎటువంటి అనుమతులు లేకుండా పూసుగూడెం,పోగళ్ళపల్లి,తిమ్మంపేట,చాపరాళ్లపల్లి ఇతర ప్రాంతాల్లో స్టాక్ ఏర్పరచుకొని మద్యాన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తృతంగా తరలిస్తున్నారు.మండలంలోని ఏ ప్రాంతానికి వెళ్ళిన బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది.గతంలో ఉన్న వాటి కంటే రెట్టింపు లో బెల్ట్ షాపులు ఏర్పాటు తో వైన్స్ షాపుల యాజమానులు జేబులు నింపుకుంటున్నారని మండల ప్రజలు వాపోతున్నారు.మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తూ మద్యం వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు.మద్యం ప్రియులు బెల్ట్ షాపుల యాజమాన్యాన్ని గట్టిగా ప్రశ్నిస్తే మా వద్ద వైన్స్ షాపుల యాజమాన్యం క్వార్టర్ కి 10 రూ నుంచి 100 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్నారని మేము తక్కువ రేటుకు ఇస్తే నష్ట పోతామని హెచ్చరిస్తూ బెల్ట్ షాపుల యాజమాన్యల అగాడాలు ఇంత అంత లేవని పలువురు వాపోతున్నారు.వైన్స్ షాపులలో దొరకని మద్యం బాటిల్ లు బెల్ట్ షాపులలో దర్శనమిస్తాయని ఇదేక్కడి న్యాయం అని కొందరు ప్రశ్నిస్తున్నారు.ఎనీటైం బెల్ట్ షాపులలో మద్యం దొరుకుతుందని 24 గంటలు పాటు బెల్ట్ షాపులు తెరిచి దర్శనమిస్తాయని పలువురు ఆరోపిస్తున్నారు.బెల్ట్ షాపుల వద్ద అనేక సందర్భాల్లో గొడవలైన సందర్భలు ఉన్నాయి.బెల్ట్ షాపుల దోపిడీ పై ఎవరైన పిర్యాదు చేస్తే,ఇదివరకు కొంతమంది ఎక్సేంజ్ పోలీసులు నిర్వాహకులకు సమాచారం ఇచ్చి నామమాత్రపు దాడులు చేసేవారు.ఆ తర్వాత వారి నుంచి మామూళ్లు వసూలు చేసి బెల్ట్ దందా కు సపోర్ట్ చేస్తున్నారని పలువురు స్థానికులు వాపోతున్నారు.దీంతో నిర్వాహకులు ఎలాంటి భయం లేకుండానే దందా జోరుగా సాగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో బెల్ట్ షాపులు క్లోజ్ చేస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు.జోరుగా మద్యం ప్రియుల జేబులు ఖాళీ చేస్తున్నా బెల్ట్ షాపులను తనిఖీలు నిర్వహించి బెల్ట్ షాపులను క్లోజ్ చేయాలని పలువురు డిమాండ్ చేస్తూన్నారు.బెల్ట్ షాపులను నియంత్రించేందుకు టాస్కోర్స్ పోలీసులు రంగంలోకి దిగి బెల్ట్ షాపుల పై మెరుపు దాడులు నిర్వహించాలని క్వార్టర్ అదనంగా పైసలు వసూలు చేస్తున్న వైన్ షాపు వ్యాపారుల పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వాపోతున్నారు.



# అల్లిపూర్ లో పెద్దమ్మ జాతర ఉత్సవాలకు ఆహ్వానం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 14:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, అల్లిపుర్ గ్రామంలో పెద్దమ్మ జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్న గ్రామస్తులు పలువురు నాయకులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. అదేవిధంగా శివంపేట మండల కేంద్రంలో చెందిన మెదక్ జిల్లా మాజీ జెడ్పి కోఆప్షన్ మెంబర్ సభ్యులు మన్సూర్ కు ఆహ్వాన పత్రికను అందజేసిన పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవ నిర్వహణ కమిటీ అందజేయడం జరిగింది.




# ఘనంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జన్మదిన వేడుకలు.

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం

నేలకొండపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తోళ్ల సురేష్ జన్మదిన వేడుకలు పొట్టి శ్రీరాములు సెంటర్ లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు తధానంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో పేషంట్ ల కు గ్లూకోస్ వాటర్ ను పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో సామజిక కార్యకర్త కనకపూడి రవి, చామలేటి శ్రీనివాస్, పసుమర్తి శ్రీనివాస్, రాయబారపు గురవయ్య, తోళ్ల నాగేశ్వరావు, పవన్ కళ్యాణ్ ఎ స్ కే ఖాసీం పాల్గొన్నారు

# డీజే పాటలకు మాస్ స్టెప్పులు.. కె.నిర్మల జోషే వేరు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :- అల్వాల్ లో ఘనంగా హెూలీ సంబరాలు నిర్మల మహిళా ఫౌండేషన్ కార్యాలయం ఆవరణలో ఘనంగా హెూలీ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో నిర్మల మహిళా ఫౌండేషన్ చైర్మన్ కె.నిర్మల పాల్గొన్నారు. తన అభిమానులకు, కుటుంబ సభ్యులకు రంగులు పూస్తూ సంబరాలు జరుపుకున్నారు. నిర్మలకి రంగులు పూసి మిత్రులు, అభిమానులు, కార్యకర్తలు. హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.డీజె టిల్లు పాటకు కాలనీ వాసులతో కలిసి ఆమె స్టెప్పులు వేశారు. ప్రజలను ఉత్సాహంగా గడపాలని సూచించారు. అదే విధంగా గురువారం రాత్రి కాముని దహనం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# హెూలీ సంబరాల్లో పాల్గొన్న నూకల బాల్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలంలో పలు గ్రామాలలో హెూలీ పండుగ వేడుకల్లో బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్,రెడ్డి పాల్గొన్నారు. నాయకులకు రంగులు రుద్ది హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జీవితంకూడా అన్నిరంగులలాగే ఆనందంగాఅందంగా రంగుల మయంకావాలనికోరుకుంటూఅందరికి హెూలీపండుగశుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు, జంగిలి స్వామి, పల్లపు రామకృష్ణ,రాపిల్లి జనార్ధన్, జంగిలి అంజనేయులు, మలిపెట్టి యాకులు,బత్తిని సత్యనారాయణ, ఇజ్జగిరి నారాయణ, సిద్ధిని నరసింహులు, మానేపల్లి రమేష్ మానేపల్లి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



# క్రాంతి నగర్ కాలనీలో హెూలీ ఉత్సవాలు....

ప్రజా గొంతుక ప్రతినిధి/బాచుపల్లి / తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లి మెల్లి సురేష్....



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి క్రాంతినగర్ లో కాంగ్రెస్ పార్టీ మాజీ ఐ ఎన్ టి యు సి కార్యదర్శి శరగడం నర్సింగరావు,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వైస్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ గంజి ప్రభాకర్,వైస్ ప్రెసిడెంట్ రాజసూర,జనరల్ సెక్రెటరీ కృష్ణ చైతన్య మరియు సనాతన్ యువసేన వ్యవస్థాపకులు శ్రీధర్, బుగ్గారెడ్డి,జగన్,వెంకటేష్, ఆధ్వర్యంలో హెూలీ పండుగ సందర్భంగా మహిళలు చిన్నారులు డీజే పాటలు చెప్పులు వేస్తూ ఆనంద ఆహ్లాదకరమైన వాతావరణంలో హెూలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు..

# గోపాల్ నగర్ గ్రామంలో ఘనంగా హెూలీ సంబరాలు




ప్రజా గొంతుక న్యూస్/ బచ్చన్నపేట మండలం




బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామంలో వాడ వాడల హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. రంగులతో చిన్న పెద్ద అని తేడా లేకుండా హెూలీలో పాల్గొని హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. యువకులు ఉత్సాహంగా పాల్గొని ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువకులు ప్రసాద్, మహేష్, రాజేష్, శివ, బన్నీ, సంపత్, శివరామకృష్ణ, రాకేష్, అజయ్, శివకుమార్, చరణ్, ఉదేయ్, యశ్వంత్, చింటూ, శ్రీరామ్, చరణ్ తేజ, తదితరులు పాల్గొన్నారు



# కండరాల వ్యాధి బాధితుల పట్ల కనికరం చూపని ప్రభుత్వాలు

ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలంతెలంగాణ రాష్ట్రంలో సుమారు 4000 మంది వరకు ఉన్న కండరాల క్షీణత వ్యాధి బాధితుల పట్ల గత ప్రస్తుత ప్రభుత్వాలు కనికరం చూపడం లేదని తక్షణం ఈ వ్యాధి బాధితులకు నెలకు 15 వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని సిపిఎం జిల్లా నాయకులు గొల్లపల్లి బాపురెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తన కుమారుడు గొల్లపల్లి భాను ప్రసాద్ పుట్టుకతో బాగానే ఉన్నప్పటికీ 8 సంవత్సరాల వయసు దాటగానే ఈ అరుదైన మస్కులర్ డిస్ట్రోఫీ (కండరాల క్షీణత ) జబ్బు సోకిందని తెలుసుకొని రాష్ట్రంలో ఉన్న పెద్ద పెద్ద ఆస్పత్రులన్నీ తిరిగి లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టుకున్న కూడా ఫలితం లేకుండా ఆ జబ్బుకు మందులు లేవని తెలిసి బాధపడుతు భార్య భర్తలు ఇద్దరూ కలిసి తన కుమారుని సఫర్యలు చేస్తూ గత ఆరు సంవత్సరాల కాలం నుండి కుమారుని చదివించడం కోసమే కష్టపడుతున్నారు అబ్బాయి ప్రస్తుతం ఘట్కేసర్ మండల పరిధిలోని అనురాగ్ యూనివర్సిటీలో బీటెక్ సెకండియర్ చదువుతున్నాడు. తమ అబ్బాయి తనంతటతానైనా తన మిత్రులతో కలిసి పోవడం కోసం ఎలక్ట్రిక్ బ్యాటరీ వీల్ చైర్ ఉంటే బాగుంటుందని గత ప్రభుత్వంలో జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బ్యాటరీ వీల్ చైర్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఆ ప్రభుత్వంలో సహాయం అందలేదు నేటి ప్రభుత్వంలో కూడా సహాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాధిగ్రస్తులకు కేర్ టేకర్ ఉంటేనే తప్ప జీవనం కొనసాగిన పరిస్థితుల్లో ఉంది కాబట్టి ప్రభుత్వం వారు తక్షణం స్పందించి రాష్ట్రంలో ఉన్న వ్యాధిగ్రస్తులందరికీ దివ్యాంగుల ఉపకరణాలు అందించి నెలకు 15 వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కేర్ టేకర్ కోసం వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హెూలీ పండుగ వేడుకలు..

### ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు కొ త్తపల్లి రాజయ్య,

### బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు జిల్లా రాజేశ్వర్




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు కొ త్తపల్లి రాజయ్య, బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు జిల్లా రాజేశ్వర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొని హెూలీ పండుగ వేడుకలుఘనంగాజరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం ఇలాగే వేడుకలు జరుపుకొని అందరు కలిసి ఉండాలని కోరారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు పిన్నా ఉపేందర్, ప్రధాన కార్యదర్శి పులిగిల్ల కనకయ్య, ముఖ్య సలహాదారులు జిల్లా బుచ్చయ్య,గందె బాలకిషన్, జిల్లా శివకుమార్, పులిగిల్ల అంజయ్య, శర్విరాల లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షులు పిన్నా సురేందర్, పులిగిల్ల పూర్ణచందర్, పుసనాల రమేష్, బుస్సా ఉప్పలయ్య, వీరమ ల్లయ్య, సహాయ కార్యదర్శి మొగులపల్లివెంకన్న, దొంతుల అజయ్, దొంతుల రాజు, కొత్త శ్రీనివాస్, గౌతు సంతోష్, కందుకూరి శ్రీనివాస్, ఓరుగంటి వెంకటేశం, కాపర్తి జగ దీశ్వర్, జిల్లా హరి కిషన్ ఆర్యవైశ్య ప్రముఖులు వంగపల్లి వెంకటేశం, దొంతుల చంద్రమౌళి, తడక లింగం, పోకల లింగ య్య,, పజ్జూరి జయహరి, మహంకాళి హరి చంద్ర గుప్తా, కొత్తపల్లి కాశీపతి ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేట వాసికి.. ప్రథమ ర్యాంక్

### పాపన్నపేట సంస్థాన్ ముద్దుబిడ్డ చరిత్ర సృష్టించిన అర్జున్ రెడ్డి

### మొన్న గ్రూప్ టు..నేడు గ్రూప్-3

### ప్రథమ ర్యాంకర్ తో ప్రజా గొంతుక ప్రతినిధి ముఖాముఖి



ప్రజాగొంతుక (పాపన్నపేట, మార్చ్ 14)గ్రూప్ -3 స్టేట్ టాపర్‌గా మెదక్ జిల్లా పాపన్నపేటకు చెందిన కుకునూరి అర్జున్ రెడ్డి నిలిచాడు.శుక్రవారం టీజీపీఎస్సీ ప్రకటించిన ఫలితాల్లో అర్జున్ రెడ్డి 339.239 మార్కులతో రాష్ట్ర ప్రథమ ర్యాంక్ సాధించాడు.ఇటీవల ప్రకటించిన గ్రూప్ 2 లో స్టేట్ 18 వ ర్యాంక్ సాధించాడు.అర్జున్ రెడ్డి పదవ తరగతి శిశు మందిర్ మెదక్ లో,ఇంటర్ ఎంపీసీ నారాయణ కాలేజీ లో,బిటెక్ ఈసిఈ ఇంజినీరింగ్ 2009-2013 హైదరాబాద్ లో చదివాడు.ప్రస్తుతం హవేలీ ఘనపూర్ మండల రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ,మెదక్ కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్నారు.వరుసగా ప్రకటించిన ఫలితాల్లో అర్జున్ మంచి ప్రతిభ కనబర్చడం పట్ల జిల్లావాసులు,స్నేహితులు,ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కాగా గ్రూప్ 2 పోస్టుకు ప్రాధాన్యత ఇస్తానని అర్జున్ రెడ్డి తెలిపారు.ఆయన తల్లిదండ్రులు శోభ,నరేందర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రథమ ర్యాంకర్ అర్జున్ రెడ్డి మాట్లాడుతూ..తాత ధర్మా రెడ్డిప్రజలకు సేవ చేయాలని చెప్పే వారని,ప్రభుత్వ ఉద్యోగిగా సాధ్యమైనంత వరకు ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు.

